Estd, 1930. "Zamin Ryot", Nellore, R. No. M. 3152.

A National Kisan Weekly.

8 పేజీలు అణా:

# జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 17

శుక్రవారము : నెల్లూరు : 24—4—42

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.


## యుద్ధం

గతవారం విశాఖపట్టణం, కాకినాడలమీద బాంబులుగుప్పించి, ఒరిస్సాతీరంలో వాణిజ్య నౌకలనుముంచి, తూర్పుసముద్రప్రాంత జిల్లాలకు, మద్రాసుకు, భయోత్పాతాన్నికల్పించిన జపాను వారి యుద్ధనౌకలు, విమానవాహక నౌకలు, తూర్పుసముద్రం (బంగాళాఖాతం)నుండిఅంతర్ధానమైనవి. అవి ఎటుబోయినవో తెలియదు. దీనితో తీరప్రాంత గ్రామాలు తాత్కాలిక భయాన్నివీడి కంటినిండా నిద్రబోతున్నవి.

★

బర్మాలో రంగూను పశ్చిమోత్తరం షుమారు 280 మైళ్ళలో వుండిన నూనెగనులకు సుప్రసిద్ధమైన యీనాంగ్ యాంగ్‌ను గతవారం జపానువారు పట్టుకొనియుండిరి. ఆపట్టణాన్ని తిరుగా మనవారు పట్టుకొన్నట్లు శుభవార్త.

★

ఇన్నిరోజులు తూర్పున జపాను అప్రతిహతంగా విజృంభించి కబంధుడిమాదిరిగా దీవులన్నిటిని మ్రింగుతూ భయంకరంగా చెలరేగుచుండెను.

ఇప్పుడు కథ అడ్డంగా తిరిగింది. 18 తేదిన అమెరికావారి విమానాలు 4500 మైళ్లు సముద్రం దాటివచ్చి జపాను ముఖ్యపట్టణమగు టోకియో మున్నగు ప్రముఖ నగరాలమీద 7 గంటల విమానదాడి జరిపినవి. ఇన్నాళ్లు విస్మరించియున్న జపాను ప్రభుత్వం పాడలెత్తి స్వరక్షణ సన్నాహ సంరంభంలో వున్నది. 4500 మైళ్లు దాటి కాలినడకతో విమానాలు వచ్చియుండవు. విమానవాహక నౌకలద్వారాసమీపించి ఈసత్కార్యంజరిపివుంటవని విజ్ఞుల వూహ. కాని ఎందువల్లో అమెరికా మాత్రం ఈ వార్తను అధికారికొత్యా దృఢపరచడంలేదు.

★

ఫ్రెంచిప్రభుత్వం గుండుముంచింది. ఇన్నాళ్లు జర్మనీకి లొంగకుండావుండిన మార్షల్ పెటేన్ మంత్రిత్వంపోయి కొత్తమంత్రిత్వం వచ్చింది. జర్మనీకి ముఖ్యస్నేహితుడైన లావెల్ గారు ప్రధానాధ్యక్షుడైనాడు. జర్మనీకి అంతర్యుడను కొన్న డార్లాన్ ఇదివరకువలెనే సైనిక, నౌకాదళాధిపతిగావుంటాడు. పెటేన్ కూడా ప్రభుత్వంలోవున్నా అంతా లావెల్ మాటే చలామణిలో వుంటుంది. ఇక హిట్లరు ఏయాట ఆడమంటే ఆయాట ఆడుతుంది విసి ప్రభుత్వం.

అందువల్ల హిట్లరు వసంతకాల విజృంభణ రష్యాలో సాగించడానికి తనసైన్య, ... నంతా తరలించినా, ఉత్తరాఫ్రిక్కా మిత్రమండలి వారు యూరపుమీద పడకుండా ... ప్రభుత్వము, స్పెయిను, అడ్డుకుంటుంది. ఆదిగాక ... స్పెయిను నుండి [illegible] రావడానికి అం-

సరమైన రైన్యైతో లావెల్ హిట్లరుకు స్వాధీనం చేస్తాడనీ, స్వతంత్ర ఫ్రెంచివారిక్రిందనుండే దీవులనంతా లావెల్ స్వాధీనపెట్టుకుంటాడనీ, లిబియా యుద్ధానికి జర్మనీకి సాయపడతాడనీ, బ్రిటను, అమెరికానౌకలు ఇండియాకు రావటానికి ఒకేమార్గమగు మెడగాస్కరును అక్షరాజ్యలకు స్వాధీనపెడతాడనీ, ఏవేవో వూహాలున్నవి. ఎట్లయినా హిట్లరు వసంతకాల యుద్ధానికి ఈ చర్య దోహదమన్నమాటే

ఈదినం వార్తలనుబట్టి 60 వేల టన్నుల వాణిజ్యనౌకల్ను ఇండోచైనాలో, అప్పుడే జపానుకిచ్చారనికూడా తెలుస్తుంది.

★

రష్యాయుద్ధాన్నిగూర్చి ఆట్టే చెప్పదగ్గ విషయాలేమీ యీవారంలో కనపడవు. కానిరష్యా చేయిమాత్రం యింకా పైన్నేవుంది. శ్రీమాన్ హిట్లరుగారి వసంతకాల యుద్ధకార్యక్రమమేకో మైటుషడితేగా రంగం తెలిపేది. మొత్తానికి రష్యావారు జర్మనీవాడి మెడదును పేడి పెనంమీద పెట్టి తుకతుక ఉడికిస్తున్నారు మహానుభావా!

★

మొత్తంమీద ఈవారవిషయాలను స్థూలంగా నిగ్గుదేలిస్తే, అమెరికా-బ్రిటన్లు కలిసి యూరప్ మీద యుద్ధం సాగించేకృషిలో నిమగ్నులై ఉన్నారనీ, జర్మన్ ఆయత్తాన్ని చూస్తే నార్వేపై మనవారు దూకుతారనీ,జపాను వాడినెత్తినకూడా అమెరికావారు యిన్ని బాంబుల కురిపించి ప్రతిక్రియ తలపెట్టారనీ, బర్మాలోగూడా మనవారు ఒక పట్టణాన్నైనా తిరిగి పట్టుకున్నారనీ, ఈవారంలో జపానువాడి విజృంభణలెక్కడా లేకపోవడమేగాక ఆస్ట్రేలియావారే జపానుపట్టుకున్న దీవులపై బాంబులవర్షం కురిపిస్తున్నారనీ, చెప్పవలసియున్నది. కావున ఈవారంలో ఫ్రెంచివారు దిగజారడమొక్కటి తప్పితే తక్కినవన్నీ మనప్రక్క మెండుగా కనబడుతున్నవి.

యిక హిందూదేశరక్షణ సన్నాహాల గూర్చి భారత సర్వసేనాని జనరల్ వేవెల్ గారు 21 తేదీ ఈలా బ్రాడుకాస్టుచేశాడు.

"ఒకవేళ జపాను వారు ఇండియామీద దాడి జరపవచ్చును. లేక వారు తాత్కాలికంగా ఇండియాలో కొంతభాగాన్ని ఆక్రమించుకోవడం కూడాజరగవచ్చును. కానిభారత దేశంఅత్యవిశాల... కలిగివున్నంతకాలము దానిని ఎవ్వరు జయించలేరు...... ఇండియామీదకు శత్రువు సముద్రమార్గంగా వచ్చి దాడిజరపదలచినచో [illegible] బలమైన విమానబలం, ఇండియాతీరం సమీపించే శత్రునౌకలను ప్రతిఘటించి దేశాన్ని కాపాడుతుంది. మన సైనికబలంకూడా దేశంలో యే ప్ర-దేశంలో అయినాసరే శత్రువులు దిగదలచినట్లయితే వెంటనే పోరాడడానికి సిద్ధంగావుంది."

ఇవీ మనసేనాని మాటలు. ఇందులో కొంత యదార్థంవుంది. అమెరికావారి, మనవారి పూర్తి సన్నాహం ఇండియాలోవుంది. ఈసన్నాహములు చేరకుండా చేయుటకే బంగాళాఖాతంలోను, హిందూమహా సముద్రంలోను జపాను యుద్ధనావలు తిరుగుతున్నవని ఒక వూహ. మొన్న జపాను స్వాధీనంలోనున్న అండమాన్ దీవులమీద మనవారు విమానదాడి జరిపినప్పుడే హిందూదేశబలం జపాన్ వారికి అర్థమైవుంటుంది. బలముండబట్టే సిలోన్ పైదాడిజరపడానికి జపానువాడు వాడిపోతున్నాడు.

ఎట్లయినా సంధిగ్ధసమయంలో ధైర్యపుమాటలైనా చెప్పగలిగిన మన సేనానిని అభినందిస్తున్నాము. కాని మీరు వుత్తమాటలతో గాక కార్యాచరణలో తగినబలం జూపెదరని ఆశిస్తున్నాం.

---

## శిశువు

—మక్కేన చంద్రమౌళీశ్వరప్రసాద్.

ఆ॥ మురిపెగర్భకూపమున నెట్లు నవమాస
ములు వసించివావో! ముద్దుశిశువ!
ఎవరు నిన్నుఁ బెంచి రెవ్వారి లాహిర
ములనొసంగి వారో! - తెలుపుమయ్య.

సీ॥ ఊయల దిలకశేఖరుపడేశ చిన్నారి
"ఉంగా"యనుమనుకేగ - మొర్పరింపు
ఏకేక్క - తెలికాదు - ఏకథఁజెప్పవో!
చెక్కిళ్లఁజేఱునవ్వుఁ - జిల్కరింపు
ఏగుబజనుఁదర్య - పింఛఁజేయుదో! కాలు
సేతులతో సామూఁ - జేయుచుండు
ఎవ్వాడు చదవున - హేళనసేయుదో!
పొంగిపొరలియేడ్చి - పోరుపెట్టు

ఆ॥ కామశాస్త్రమెరుగ - గరపెనో!......

..........................................

ఇతనిచరితమేమొ! ఇతనిచేష్టాపదమో!
పలుకువారికేమదు - ప్రణుతిగేతము.

---

## మత పిచ్చి

—సోమయాజుల వెంకటశేషయ్య.

ఎంతఘోరమొనర్చితే
మతపిచ్చి
ఇకనైన తొలఁగిపోవే॥
హిందువు ల్ముస్లిము లొండురులకు సాయ
మొనరించు కొనుచుందురి నిన్నమొన్నటిదాక
ఇంతలోనే వచ్చితే
మతపిచ్చి
ఇకనైన తొలగిపోవే.
శత్రువుల్ ఘోర సాయుధు లైవచ్చి
ఇంటి గుమ్మముఁజేరి హింసింపనుండగా
ఇంటఁ జిచ్చును పెట్టదే
మతపిచ్చి
ఎంత క్రూరాత్మవీవు.
ధీయుతుల్ నాయకుల్ దేశస్వాతంత్ర్యంబుఁ
గోర, నాంగ్లేయులు కుమతి నిన్ జూపెద
రింకనైనను తొలఁగవే,
మతపిచ్చి
ఇక మమ్ముఁ జేరరాకే.
మత జాతి కులములు మతిలేనివారికి
పరమ విజ్ఞులు భారతీతనయులు
మూర్ఖతఁ జేరరాకే — మతపిచ్చి —
మమ్ము మూఢులొనర్పకే.

# —★ దేవత ★—

—టి. వి. ఆదినారాయణ బి. ఏ.,

[గతసంచిక తరువాయి]

ఇదంతా పోనివ్వయ్యా. ఏమిటో మహాశ్రీరంగ నీతులు చెప్తున్నావు, మామూలుగా జరిగేవనేకే యిది, అంతటావున్న ఏడుపే కేయిః; మహారాజశ్రీ వాళ్ళల్లో పేరిదిద్దుంటేస్తే, ఇట్లాంటిదొక అబ్బరమా, ఇట్లాంటిది కథఎందుకు కాకూడదు? జరగంగా తప్పులేనిది, చూపించగా తప్పొచ్చిందేం? ఏ పెద్దమనిషి, ఇట్లాంటి ఏడుపులు లేకుండా ఉన్నాడో చూపించు అని అంటారేమో. కాదని నేననను. సంఘంలో ప్రస్తుతం, ఇట్లాంటివి లేకుండా పోలేదు. అనేకం జరగడం మనం చూస్తూనే వున్నాం; వింటూనే వున్నాం. కాని ఏపరిమంది అర్థాయుష్కులో ఈపనిచేస్తున్నారని, మానవ ప్రకృతికే ... సామాన్యచర్యగా చూపించడం అసహ్యం. 100 టికి 70 మందైనా సత్ప్రవర్తనగలవా రుంటారుగా? ఇట్లాంటివి జరుగుతుంటవని తెలియనివాళ్లుకూడా వుంటారుగా. వాళ్లందరికీ, ఈపిక్చరు ఎంతహేయంగా వుంటుందో ఆలోచించండి. ఇవి చేసేవారో అంటారా? వాళ్ళకూ ఇదిఅంత యిష్టంగావుండదు. కారణమేమంటే, ఈపనిచేసేవాళ్ళకుకూడా తమ బతుకులిలా బయటపడడమంటే, యిష్టముండదు. కనుకనే మానవప్రకృతికి స్వాభావికములైన విషయములనే కథావస్తువులుగా గ్రహించవలెగాని, యిట్లాంటి విపరీతచర్యలను చూపించరాదు. ఇవన్నీకూడా Exceptions, abnormities (వైపరీత్యాలూ, అసహజాలూ) అనిపించుకుంటవి. ఇవి ప్రదర్శన యోగ్యములుగావు. ఇట్టివాటికి మన సానుభూతి వుండదు. (Sympathy) సానుభూతిలేకపోతే ఆకథ, కథగాదు, నాటకం, నాటకమూకాదు.

నేను అనేకమంది డైరెక్టర్లతో ఈవిషయాన్ని గురించి సంప్రదించాను Exceptions (విపరీతాలు) ప్రదర్శనార్హములా అని. అందరూ ఏకగ్రీవంగా, స్క్రీన్ మీద Exception నే చూపించాలని అన్నారు. Exception కానిదే, జీవితంలో డ్రామా ఏముందన్నారు. ఒకపొరపాటు వల్ల యిట్లా వారని వుంటారని అనుకుంటాను. చూపించాల్సింది, విపరీతవ్యక్తులను గాదు (Exceptions ను గాదు) సామాన్యవ్యక్తుల్లోనే ఒకవిపరీత గుణాన్ని, అందువలన ఆవ్యక్తి జీవితంలో ఏర్పడే ... పరిణామాన్ని. (exceptional traits le...g up to the catastrophe) సాధారణ... మనకి మనమే గమనించుకోవచ్చు. ఏదొక్క విషయంలోనో తప్ప, మిగిలిన అన్నిట్లోను మనమూ లోకసహజంగానే ఉంటుంటాం. పరిస్థితులు (environment) విషమించటవల్ల ఈస్వల్పదోషం ఒక్కొకప్పుడు హద్దుమీరి మనలను మింగేసి మనచేత చేయరానిపని ఒకటి చేయిస్తుంది. అప్పుడు మన ఈ సామాన్య జీవితంలోకూడా మహోత్కృష్టమైన డ్రామా ఏర్పడుతుంది. ఇట్లాంటిదే ప్రదర్శించాల్సింది. అంతే కాని, పైన పొరపడినట్లుగా వింతవ్యక్తులనూ విపరీతపు పనులనూ కాదు. సాంఘికాలలో exceptions అన్నీ ఫెయిల్ అయినవని నిరూపిస్తా. విశ్వమోహిని, ధర్మపత్ని, అవవారు మొదలైనవి. Exception వికూడా "మళ్లీ పెళ్లి" ఫెయిల్ కాలేదు. exception కాకకూడా సుమంగళి ఫెయిలయింది. ఈ రెంటికి కారణాలు వేరు. అసంగతి యిక్కడ కాదు. "గృహలక్ష్మి exception కాదు. కనుకనే దెబ్బతీసింది. కాని రెడ్డిగారి కీర్తిహస్యం తెలియక అందరితో గాటు అయినా ఈపొరపాటే పడుతున్నాడు. exception నే చూపించాల్సి "గృహలక్ష్మి" exception అ!

ఇక్కడొక చిన్నరహస్యంవుంది, మనవిచేస్తాను. మనం మామూలుగా చేస్తుండేవన్నీ, తెరమీద చూచేటప్పటికి ఒకవిధమైన ఆనందంగా ఉంటుంది. అదే చూడాలని కోరుతాం. దీనికి కారణమేమిటంటే, ఎవరుచేసేపని వాడికి కనుపడదు వట్టిప్పుడు, తెరమీదతప్ప. ముఖానికి అద్దం ఎట్లాంటిదో, మన సామాన్యజీవితానికి తెర అట్లాంటిది. అద్దంముందర నిలుచుని, ఎక్కిరించుకుంటే, ఎక్కిరించుకున్నట్లు కనపడతాం. ఊరకే, ముస్తాబై నిలబడి చూచుకుంటే ఉన్నవాళ్లం ఉన్నట్లు కనపడతాం. మన డైరెక్టర్లు మనకథల్లో, పిక్చర్లల్లో ఎక్కిరించుకున్నట్టుంటే, మన పిక్చర్లు ఎక్కిరించినట్లే ఉంటయి. లేకుంటే, మన సామాన్యదైనిక జీవితానికి యదార్థమైన ప్రతిబింబాలుగా ఉంటవి. సామాన్యజీవితంలో లేని డ్రామా, విపరీతచర్యలలో లేదు. సామాన్యవిషయాలను కళాముఖంగా ప్రదర్శించడమే కళకు పరమావధి. ఇది చేతకాక, మన పిక్చర్లన్నీ అసహ్యమైన Satires (ప్రహసనాలు) గా తయారౌతున్నయి. అత్యుత్తమములైన ఇంగ్లీషు చిత్రములు, "వుదరింగ్ హైట్స్" "హంచ్ బ్యాక్ ఆఫ్ నాటిర్ డేమ్" "బ్లడ్ అండ్ సాండ్" మొదలగునవి, ఉత్తమ హిందీచిత్రములు "అమృతమంథన్" "అమరజ్యోతి" మున్నగునవి, satires కావు. ఇవన్నీ పవిత్ర ప్రేమగాథలు. ప్రేమసృష్టితో పుట్టింది దాంతోనే నశిస్తుంది. ఈప్రేమచరిత్ర ఎప్పటికీ క్రొత్తే కాని ఇది ఇంత సామాన్యమైనప్పటికీ దీనికొక బ్రహ్మాండమైన బ్యాక్ గ్రౌండు తయారుచేస్తారు వాళ్ల పిక్చర్లలో. పీరియడు ప్రేమకూ విపరీతపు అంతరాయాలు కల్పిస్తారు. సంఘంతో భీషణ ఘర్షణలు పెడ్తారు. ఈవిధంగా సర్వసామాన్యమైన ఒకకథకు బ్రహ్మాండమైన "అంచు" కుదురుస్తారు. ఇంతకి Conflict (సంఘర్షణ) Create చేసి (కల్పించి) Sympathy (సానుభూతి) కలిగిస్తారు. అంతేగాని మన పిక్చర్లలోవలె (Realism) పేరిట మన బతుకులు బయటపెట్టుకుంటూ ఉండరు. (Washing our dirty linen in public) పాపం, సుమంగళి ఇట్లాంటి ఒకమంచి కథేకాని, ఈఅంశం కుదర్చలేక పోయినారు. సామాన్య జీవితంలో ఒక విషాదసంఘటననే తీసుకొని కథ అల్లారుగాని, దానికి తగినంత బ్యాక్ గ్రౌండు (పూర్వ రం) ఇవ్వలేకపోయినారు. అందువల్ల పిక్చరు దెబ్బతిని ఫ్లాప్ అయ్యింది. ఇది తెలుసుకోలేక అసలు సామాన్యకథలే పనికిరావని, ఈసారి "దేవత"లో ఒక అసామాన్యపు విషయాన్ని తీసుకొన్నారు. Satires (ప్రహసనాలకి) కళలో స్థానంలేదనిగాదు. ఇంతేమీ చేతకాక పోతే ఇదీ - "దేవత" "మళ్లీపెళ్లి" మొదలైనవి, satires చాలా low art (కళలో కిందిమెట్టు)

ఈకథలో ఇంకేమిటో కొంచెం గ్రహిస్తాం. పిక్చరు నీతిబోధకంగా (didactic) గా ఉండాల్సిన చాలా low art మళ్లీ. నీతి చెప్పవలెనే దానికల్లకే, సంఘంలో ఏదో ఒక లోపాన్ని తీసుకొని, దాన్ని satire గా చేసేటట్టున్నది. మన పిక్చర్లన్నీ చాలామటుకు ఇట్లాంటివే. తెర pulpit (వేదిక) గాదు.

గ్రామాధికారి ఇటువంటివి అక్రమాలు ఏవైనా జరిగితే ఆ స్త్రీ జీవితంభగ్నంకాకుండా ఆమెను వివాహమాడవలసినదని నీతి. గృహస్థులే యిట్లాంటిపనిచేస్తే వాహినివారు ఏదైనామార్గం చెపుతారు. కావలసినవారు వ్రాసి కనుక్కోవచ్చు. అట్లాకాకుండా, పతితలనే వివాహమాడదల్చినవస్తే, ఇహ పిల్ల పెళ్లాంపిల్లలు ఎవరి జీవానికి ఏడవాలి? పైగా ఒక్కకేసే వస్తే, పెళ్లో పెడాకులో ఏడవవచ్చు. 2, 3 కేసులు ఇట్లాటివివుంటే వాళ్ల గతేమిటి? అందరూ వేలుపూస్తారే ఉండరుగా, జేసింజే ఒకగంతు, విరిగింజే ఒక కాలూ వని. వాహినీవారి "దేవత"లోని నీతిపాఠం ఆములులోకి వస్తే చాలామంది ఇళ్లలో తలకాయలు ఎగుల్తవి. కేవటినుంచి పుట్టు బ్రహ్మచారి, పుట్టు కన్య వివాహేమాలేండి దేవతలమార్గం అనుసరించాల్సింది. ఒకటి రెండు దక్కాలు గిన్నవాళ్లకి వేరే ఏదైనా సహాయం చెయ్యాలి మరి. సాధారణంగా చాలామంది, ఒకటిరెండ్లవాళ్లే ఉంటారు. ఇన్నిటికీ చెప్పవచ్చేదేమంటే, అసలు యిట్టిపని చేయకూడదని శాసించాలిగాని చేస్తే ఏదోవిధంగా ఉపసంహరించుకోవలసిందనే విషయం ఆయా కేసులనుబట్టి, ఆ పరిస్థితులనుబట్టి ఏర్పడుతుంటుంది. ఎవరైనా చిక్కులన్నీ విడదీసి పెట్టితే వేలు చేసినట్లుగా చెయ్యొచ్చు. అతనికంటే ఆశిస్తున్నారుగాని, అందరికీ ఎవరొచ్చి చిక్కు విడిపెడ్తారు?

కథను మరోవిధంగా నడిపిస్తే బాగుండేదా అన్నదొకప్రశ్న - వేణు పెళ్లిచేసుకుంటాననే చెపుతూ అంతగా ప్రాణంమీదికొస్తే చేసుకుంటే చేసుకుందాంలే, కూటికితక్కువైతే, ఫలానికితక్కువైందా ఆఅమ్మాయిఅని మనస్సులో అనుకుంటూ, ఆ అమ్మాయికి అనేకవిధాల నమ్మకకలిగి వుంటే ఆ అమ్మాయి ఆమాటలు విశ్వసించివుండి, అందుకు ఫలితంగా ఈ పొరపాటు జరిగినట్టుండి ఉంటే ఏమోన్యాయంగా ఉండేదో? అప్పు దుర్గయ్యలూ ప్రేమ వికారంలో దారితప్పినట్టుండేది. ఇక లోకసహజమైన వృత్తాంతంగా ఉండేది. (కాని లోకోత్తరంగా ఒకకథ సృష్టించాల్సని వీరిసంకల్పం) మరి తరువాత పరిస్థితులవల్ల అతను తన వాగ్దానాన్ని నిలుపుకోలేక పోవడం, వేరే వివాహానికి నిర్బంధింపబడడం, ఆఖరుకు తొలిప్రేమనే పాటించడం బాగుండేదేమో ననిపిస్తుంది. ముందుగానే ఎవరైనా అట్లా వివాహంచేసుకుంటానని మాట యిచ్చి ఒక ఆడదానిచేతిలో ఇరుక్కుంటాడా అంటే, దానికేంలేండి ఆ కాసేపటికి ఎన్నిబొంకులైనా బొంకుతాడు. అవతల వాళ్లూనమ్ముతారు. ముందరగా అవనివాడు, ఆ వేసవలెనుకే, అంతలోనే అంతమారి, పశ్చాత్తాప తప్తుడైనటుకు అంటాడా? అంతే మా ప్రాణంమీదికిరాలేదా? కొస్త యిది అసంభవం, అవిశ్వసనీయంగాను ఉన్నదనుకొంటాను - ఇంతేకా సమ్మతిమీద జరిగినట్టా, లేక (Rape) బలవంతంగానేనా అనేది చిత్రంలో కేస్నబట్టి నిర్ధారణ చేసుకోడానికి లేకుండా వున్నది. పైగ లక్ష్మి, చాలాకాలం నుండి వీరింట్లో ఉంటూనే ఉండిన మనిషిగదా. (మన లక్ష్మినెరిగిరా అన్నయ్యాఅని ఎరుకపరుస్తుంది వేణుఇంగ్లండునుంచి వచ్చినప్పుడు. కనుక ఇంగ్లండుకుపోక ముందర్నుంచీ వీరింట్లోఉంటున్నది. పైగా, ఈపెత్రండ్రికూడా మంగమ్మవాళ్ల ధర్మమా, అని తినకూడదోకమనిషైనట్లాంటూరు) విమలచేటలో పక్షపుట్నుంచీ వేణుకు నిశ్చయమైనట్టు, అన్న చెల్లెలుకు మాటలుజరిగివుండినవిగదా? నాటిమాత్రిగా, ఒకసారికాకుంటే ఒకసారైనా, మంగమ్మ తన కూతురితోనో లక్ష్మితోనో, ఈమాట అనివుండదా?

అసలు విమల అనే ఒకఆవిడ ఉన్నదని లక్ష్మికే తెలియకుండానేవుంటుంటా, అదిగా ఒక ఇంటి మనిషి మాస్తియగానే ఉంటున్నప్పుడు తెలిసి ఉంటే అతను వివాహమాడతాడన్నంత మాత్రాన్నే నమ్ముతుందా? నీతి లక్ష్మితో ముచ్చటకన్నా ఒకసారి వాళ్లవిమల ఒకరెరుగాని, విమలా వేణుల వివాహప్రసంగంగానీ ఆడే వుండదా. ఇవన్నీ కొన్ని చిక్కులుగా ఉన్నవి కథలో.

Realism (వాస్తవాన్ని చూపించడం) అన్న భ్రాంతితో ఈకథను తీసుకున్నారు. Realism అదికాదు. ఉన్నదున్నట్టుగా ఫోటో మాస్తరు తీయడం రియలిజమ్ గాదు. చూపించదగిన విషయంకన్నా, చూపించదగనిదెంతో ఉంటుంది. ఏది చూపించరాదో అది మరుగుపరచుటే కళాసైనము చూపించదగినదానిని ఇంకను సొగసుగా చూపించుటే కళాప్రశస్తి.

స్త్రీల సౌష్టవాన్ని పురుషుడు కళ్లతోమింగేస్తాడనే అనుకోండి. స్త్రీకి పైట తొలగడం సహజమేననుకోండి. Realism అనుకొని ఇది ప్రదర్శించడం చాలా గర్హ్యం. ఈవాదనకు ఇది చోటూ కాదు. ఇంకో మంచికొస్తాం.

Dramatic Irony (గూఢార్థం) ఇక్కడ వాడబడినంత సొంపుగా ఏ యితర పిక్చర్లలోనూ వాడబడలేదు.

అమూల్యమైన వస్తువును పోగొట్టుకున్నట్టున్నదే అని సుకుమార్ మనీపర్సు తెచ్చి యిస్తూ అన్నప్పుడు నిజంగా వేణు అమూల్యమైన వస్తువునే పోగొట్టుకున్నాడు. ఈ గూఢార్థం పాత్రలు ఉభయులకూ తెలియదుగాని ప్రేక్షకులకు తెలుస్తుంది. ఇదే Dramatic Irony కి ఒకచక్కటి ఉదాహరణం. 'మగవారి నిలానమ్మరాదే చెలీ' అన్నప్పుడు వేణుకు విన దుస్సహంగా ఉంటుంది. తానప్పుడే లక్ష్మిని వంచిస్తున్నాడు. ఆ పాటయింతో అది లల్లింపలె అతనిహృదయంలో గ్రుమ్ముకొంటుంది.

Tragic Irony అనేదికూడా ఇందులో మరియొక విశేషం. నిండు చూలాలిని భార్యను శ్రీరాముడు విడిచిపెట్టేఘట్టం చదివేటప్పుడు సీతమ్మ ఏడుస్తుంది. అది వేణుకు తగిలివస్తుంది. సినిమాల్లో Blashpame కూడా ఉంటిగనుక దీనిమంచి కొలతలోపించింది. ఇంకా ఇట్లాంటివనేకలొట్ల రచనాచమత్కారాలున్నయి. పిక్చర్లో పాటలు పాటలేవి మాటలు, అమృతప్రాయములుగా ఉన్నయి. గానము గంధర్వగానము. ఇదొక్కటే నిజంగా "దేవతా"ంశలో ఉన్నది. ట్యూనులు విశ్వమోహనములు. ఫోటోగ్రఫీ ప్యారగాల్లో చూచినప్పుడు Glare (లైటుజాస్తి) గా ఉన్నది; మావృత్తో లైటుతక్కువ ఉన్నది. కాని మంచిదికాలేదేమో. అయినా ఫోటోగ్రఫీ చక్కగానే ఉన్నది. సౌండ్ బాగున్నది.

ఆక్టింగ్: అందరూ బాగానే వుండినారు. చేయడానికి ఇంకా అవకాశం లేకపోలేదు.

ఆఖరున పిక్చరుమాట. ఇటువంటికథ మరో డైరక్టరు యిచ్చాడనిఉంటే పిక్చరయ్యేదికాదు. వాహినివారు కనుక ఎక్కడివచ్చి వుందేవారు గనుక ఇట్లాంటికథలోటి ఇంకెవరైనా. వారే వ్రాసుకున్నారుగనుక పిక్చరైంది. "కాకిబిడ్డ కాకికి ముద్దు".

—సమాప్తం—


## అద్భుత గ్రంథము

### చతురంగబోధిని

(Chess Instructor in Telugu Vol. 1)

రెండు సంపుటములు. 1వ సంపుటము సిద్ధముగా నున్నది. క్రౌన్ సైజు. 12 ప్రకరణములు. 34 + 288 పుటలు. వెల రూ 1-4-0. ... బాదములు ... పుస్తకాలయాలలోగాని, ... గ్రంథకర్త ... గాని దొరకును.

# రైతులు

## రైలువాగన్లు సప్లయి చేయవలెను - సొసైటీలద్వారా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయవలెను.

### ఆచార్య రంగాగారి ప్రకటన.

జపాను యుద్ధానికి దిగినతర్వాత పాత ధాన్యపుధర తగ్గిపోయింది. కొత్తధాన్యం పాతధాన్యం వకేధరకు అమ్మబడుచున్నది. ఇందువల్ల రైతులు సొసైటీబాకీలు తీర్చలేకపోతున్నారు. అవి తీర్చనిదే తిరుగా అప్పులివ్వడంలేదు. అసలు ధాన్యం కొనే దిక్కేదివాణమేలేదు. ధాన్యం కాటా బస్తా (166 పౌ॥ 1½ తూములు) రు 6-8-0 లు వంతున వ్యాపారస్తులు కొంటున్నారు. బియ్యము రు 18 లవంతున బందరు, వాడి, మున్నగుచోట్లకు ఎగుమతి అవుచున్నది. రైటుధర హెచ్చినా రైతుల ధాన్యానికి మాత్రం ధర హెచ్చడంలేదు.

ఈమధ్య కాకినాడ మున్నగుచోట్ల బాంబులు పడ్డది మొదలు ధాన్యంకొనడమే మానేశారు. వాగనులు సప్లయిలేదు.

కావున రైతులస్థితి అధ్వాన్నంగా వుంది. కావున సరిగ్గైనధరలు వచ్చేదానికి కో॥ఆ॥ సొసైటీల ద్వారా ప్రభుత్వమే ధాన్యం, బియ్యం కొనుగోలుచేసి రైతులకు క్షేమాన్ని కల్గించి మధ్యవర్తుల దోపిడి అరికట్టవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

---

## మొలగొలుకులు రు 100 లు, ఇతరధాన్యం రు 70 లు, వచ్చు వరకు కంట్రోలుండదు.

—గెలిటీ.

---

### గూడూరు రైతుల సమావేశంలో

గ్రిద్దలూరు వెంకటచలపతినాయుడు గారిఅధ్యక్షత క్రింద 31 తేది రైతుసమావేశ మొకటి జరిగింది.

### గెలిటీగారు.

గూడూరుస బ్‌కలెక్టరు గెలిటీదొరగారు ధాన్యము కంట్రోలునుగూర్చి మాట్లాడుచూ మొలగొలుకులు రు 100 ల ధర వచ్చువరకును, ఇతర ధాన్యము రు 70, ల వరకు ధరవచ్చువరకును కంట్రోలు భయముండదనియు, ఆహార పదార్థాలు ఎక్కువపండించవలెననియు చెప్పిరి.

జేగిరెడ్డి రంగమ్మగారి పుత్రుడు శేషురెడ్డిగారు మాట్లాడుతూ అనాధీనంభూములు శిస్తులేకుండా సాగుకు యిచ్చుటలో పేదవారలకు యివ్వవలెనేగాని ఎక్కువభూములుండువారలకు యివ్వగూడదనిరి.

పరపతిశాఖ అసిస్టాంటురిజిస్ట్రారు, మార్కెటింగుసొసైటీద్వారా రైతులు యెక్కువ లాభమను అవకాశములున్నవి లాభపడవలెననిరి.

అధ్యక్షులు చలపతినాయుడుగారు మాట్లాడుచూ ఈ మార్కెటింగ్ సొసైటీ రైతులకంటే వర్తకులకే యెక్కువలాభపడుచున్నదని చెప్పిరి. వ్యవసాయశాఖ అసిస్టాంటురిజిస్ట్రారుగారు మాట్లాడుచు "బడమొలగొలుకులు" ఎక్కువ పంటనిచ్చునవనియు, వర్షాలు సకాలంలో కురవకపోయినా పరవాలేదనియు చెప్పిరి.

### తీర్మానాలు.

ధరలు నిరసంగా వున్నవిగాన ధాన్యపుధరల కంట్రోలు చేయరాదనియు, సర్ స్టాఫర్డు క్రిప్సుగారి సంభాషణకు రైతుప్రతినిధినెవ్వరిని ఆహ్వానించకుండుటను నిరసించుచున్నామనియు, వైస్రాయి కౌన్సిలువిస్తరణలో రైతుప్రతినిధికిగూడ స్థానమివ్వవలెననియు తీర్మానములగావించిరి.

—ఓ. వి.

---

## కర్నూలు పన్నుల నిరాకరణ ఆపివేయబడింది.

### ప్రభుత్వంవద్దకు రంగాగారి రాయభారం.

20 తేదినుండి ప్రారంభింపదలచిన పన్నుల నిరాకరణ ఆపివేయబడింది. ఆచార్య రంగాగారు గవర్నరుగారికి, అడ్వయిజరుమజాది రైతుల క్షాములు తొలగించువిషయమై కృషిచేతునని చెప్పి ఉద్యమాన్ని విరమింపకోరిరి.

—రామిరెడ్డి.

---

### ఓబులు రెడ్డిగారి శిక్ష ఖాయపడుట.

రైతునాయకుడు కందుల ఓబులురెడ్డి బి. ఎ. గారు కర్నూలుజిల్లాలో పన్నులు ఎగబెట్టిస్తున్నాడనే నిందమోపి 1 సం॥శిక్షించిరి. అపీలులో గూడ ఖాయమైంది.

### వేగూరు సమ్మెనాయకుని శిక్షగూడ ఖాయపడింది.

వేగూరు వ్యవసాయకూలీల సమ్మెనాయకుడు యం. బాలసుబ్రహ్మణ్యంగారికిశిక్ష తే 18 ద అపీలులో సెషన్సుజడ్జిగారు 1 మాసంమాత్రం తగ్గించి 5 మాసాలు ఖాయంచేసిరి.

---

## ఆంధ్రరాష్ట్ర రైతు సంఘంవారి ప్రకటన.

### కర్నూలుజిల్లా రైతులవిజయం

### 2 లక్షలా 16 వేల శిస్తురిమిషన్లు

"కర్నూలుజిల్లా రైతుసంఘ నిరంతరాందోళనా ఫలితంగా పంటలుపోయిన గ్రామాల్లో శిస్తువసూళ్ళు వాయిదా వేశారు. కాని మరల కొన్నిగ్రామాల్లో వసూళ్ళు ప్రారంభించిరి. దీనిపై ఈనెల 8,9 తేదీలలో కర్నూలులో జరిగిన జిల్లారైతు సేవకుల సమావేశము 20 తేదిలోగా వసూళ్ళు వాయిదావేసిన గ్రామాలకు శిస్తురిమిషనులు యివ్వనియెడల "శిస్తు నిరాకరణ" వుద్యమం ప్రారంభిస్తామని. జి. రామిరెడ్డిగారి నాయకత్వముక్రింద యెనిమిదిమంది రైతుసేవకులు ప్రభుత్వానికి నోటీసులు యిచ్చారు.

రైతునాయకులు శ్రీ రంగాగారు ఈ విషయంలో జోక్యము కలుగజేసుకొని, ఆడ్వైజర్లకు తంతులనంపి, జాబులవ్రాశారు. తత్ఫలితంగా ప్రభుత్వము వెంటనే ఆగ్రామాలన్నింటికి 2 లక్షలా 16 వేల రూపాయల రిమిషన్లు యిచ్చినది. ఇదివరకు 1 లక్ష, 50 వేలుపెట్టి కరువుపనులు ప్రారంభించారు. రిమిషన్లుయిచ్చి, పరిస్థితులు క్లిష్టతరము కాల్పకుండా జేసినందులకు ప్రభుత్వానికీ, త్యాగశాంతులకు ఓర్చుకొని, కృషి ఫలప్రదము చేసికొని, రైతులరక్షించిన రైతుసేవకులకూ, రైతుసంఘాల ఆదేశానుసారము నడుచుచున్న రైతులకూ, కర్నూలు ప్రజాసంఘముకూ, నా హృదయపూర్వక అభినందనాలు. రైతుసేవకుల పట్టుదల, ఓర్పు, సహనము, త్యాగము ప్రశంశనీయము. రైతులు ధన్యులు.

చేగిరెడ్డి బాలిరెడ్డి,
కార్యదర్శి.

*

## బళ్లారి రాచకీయఖైదీలను వేరేజైలుకు మార్చాలి.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి చేగిరెడ్డి బాలిరెడ్డిగా రీలా వ్రాస్తున్నారు:- బళ్లారిజైల్లో 190 మంది రాచకీయ ఖైదీలున్నారు. ఈమధ్య వ్లే వీరిని క్వారంటైన్నుంచి 'మూరిజైలుకు' మార్చారట. మూరిజైల్లోని గదులకు వసారాలేదనీ, యెండ గదిలోనికె పోతుందనీ, గాలి బొత్తిగా రాక రాత్రులందు, ఖైదీలందరూ వుడికిపోయి అవస్థపడుతున్నారని తెలుస్తుంది.

నీరు కావలసినంత ఇవ్వటంలేదట. మనిషికి ఒక్కొక్కరికి స్నానానికి 10, 12 గ్లాసులనీటికంటే యెక్కువరాదట. రాచకీయ ఖైదీలదుస్థితి యీవిధంగా వున్నప్పుడు, క్రిమినల్ నేరస్తుల విషయం చెప్పనక్కరలేదు. వారికి నారాని కొకతూరి స్నానమట. మొత్తంమైన వీరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. యీమధ్యనే విడుదలైన శ్రీ రామాయణము సత్యనారాయణగారు 18 పౌనులు తగ్గారు. యెండల తీవ్రత గమనించి వెంటనే రాచకీయ ఖైదీలందరిని వేరేజైలుకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

---

## చిత్తూరుజిల్లా రైతుసభలు

### తిరుపతిదేవస్థానం ప్రొప్రయిటర్ల ఎస్టేటు రైతుమహాసభ.

26.4.42 సా॥ 4 గం॥ కమ్మపల్లెలో జరుగును.

అధ్యక్షులు: శ్రీ పి. తిమ్మారెడ్డిగారు బి. ఏ. (ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు)

ప్రారంభకులు: శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు, (సంపాదకులు జమీన్ రైతుపత్రిక)

పతాకోత్సవము: శ్రీ నిడమానూరు వెంకట్రామానాయుడుగారు (చిత్తూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులు)

పై సభకు ఎల్లరు విచ్చేయవలెను.

కె. రాఘవులునాయుడు,
ఆహ్వానసంఘాధ్యక్షులు.

★

### తిరుపతిదేవస్థానం, సత్రం, కుప్పం బాదూరు జమీన్ రైతు మహాసభ.

28-4-42 మధ్యాహ్నం 1 గం॥ కుప్పంబాదూరులో జరుగును.

అధ్యక్షులు: శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు, (జమీన్ రైతుపత్రిక సంపాదకులు)

ప్రారంభకులు: శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, బి. ఏ. (ఆంధ్రరాష్ట్రరైతుసంఘాధ్యక్షులు)

పతాకోత్సవం: శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారు, బి. ఎ. యల్. యల్. బి. (కోశాధ్యక్షులు, అఖిల భారత రైతుసంఘం)

సభకు రైతులంతా విచ్చేయవలెను.

లక్కాల రామానాయుడు,
రామకిష్ణమనాయుడు.
ఆహ్వాన సంఘాధ్యక్షులు.

*

### కమ్మపల్లెలో రైతుమహాసభ.

కమ్మపల్లెలో రైతుమహాసభ శ్రీ కె. రాఘవులునాయుడి అధ్యక్షతక్రింద జరిగెను. సభకు సుమారు 800 రైతుకూలీలువచ్చిరి. శ్రీ యన్. వెంకట్రామానాయుడుగారు (చిత్తూరుజిల్లా రైతు సంఘాధ్యక్షులు) సభను ప్రారంభించుచు భారతదేశంలోని రైతులు, కూలీలు ఏకమై, ఈ దేశములోని ఏడులక్షల గ్రామములలో ఏడు లక్షల సంఘాల స్థాపించి అందరున్ను ఒకే రైతునాయకుల నాయకత్వముక్రింద, ఒకేమాటతో, ఒకేబాటలో, ఒకేజండాక్రింద బయలుదేరితే ఈ దాస్యపు సంకెళ్లు ఒకేనిమిషములో పటాపంచలై ఈ దోపిడితనము, జమీందారీ విధానము, యీ శిస్తుభారములన్ని యేమీ ఏమాత్రము నామరూపము లేకుండా మాయమైపోవుననియు, మన భారతదేశములో జపానువారిని కాలుపెట్టనివ్వకూడదనియు బోధించిరి.

రాఘవులునాయుడు గారి అంత్యోపన్యాసముతో సభముగిసెను.

★

### కోబాక రైతుమహాసభ

అధ్యక్షులు నిడమానూరు వెంకట్రామానాయుడు గారు రైతుసంఘాల ఆవశ్యకతగురించి బోధించిరి. సభా ప్రారంభకులు శ్రీ సుందరరావుగారు (గుంటూరు) రష్యాలోని రైతులు, కూలీలు తమ స్వాతంత్ర్యమును కాపాడుకొనుట కై హిట్లరిజము అను రాక్షసత్వమును పారద్రోలుచున్న ధీరయుద్ధమును గురించి రైతుల కెరుకపరచిరి.

శ్రీ మస్తాన్‌దాసు (కాళహస్తి తాలూకా రైతుసంఘాధ్యక్షులు) వందన ములతో సభ ముగిసెను.

—ఓ. వి.

---

## గూడూరు తా॥ రైతుమహాసభ వాయిదా పడింది.

14 తేది చెన్నూరులో జరపదలచిన రైతు మహాసభ కారణాంతరాలచే మేనెల రెండోవారానికి వాయిదా బడింది. వివరాలు ముందు ప్రకటిస్తున్నాము.

వి. వి. సుబ్బారావు,
ఆహ్వానసంఘం.

---

## సోంపేటలో 4000 లు బర్మా కాందిశీకులయాత్ర

### రైతునాయకుల అరెస్టు

విశాఖజిల్లా రైతుసంఘంవారి యీనమాన్యమున, నైయాత్ర డిప్టీతహసిల్ దారుగారి వద్దకు వెడిచి విజ్ఞాపనపత్రం సమర్పించిరి. దానిలో వారి కష్టములు తెలుపుతూ, నివారణమార్గములు సూచిస్తూ, ప్రభుత్వప్రకటన ప్రకారం వెంటనే సాయపడ వలెననిరి. డిప్టీతహసిల్ దార్ జవాబు చెప్తూ ప్రభుత్వ ప్రకటన తనకు చేరలేదనియు, చేరినవెంట తగుసాయం చేయుననిరి.

ఇంతలో రైతునాయకులైన సర్దార్ పద్మనాభం, గౌతుగుల తెంకాచారిగార్లను పిలిచి పోలీసు, కారణం చెప్పకుండా అరెస్టుచేసిరి.

ప్రజలలో తీవ్రాందోళన రేగింది. నాయకులు సర్దినారు. సాయంత్రం సభ జరిగింది. అప్పల నాయుడు అధ్యక్షత వహించారు. కర్రి యప్పారావు రైతుగీతాలు పాడిరి. సభలో రమణమూర్తి, రహీమాన్ ఖాన్, నాగు రామస్వామి, తెండి అప్పలనారిగా ప్రసంగించిరి. అక్రమంగా నిర్బంధించినందుకు పోలీసుచర్యను గర్హిస్తూ వారిని వదలవలెనని తీర్మానించిరి.

—ఓ. వి.

---

## పొదలకూరు పోస్టుమేన్

ఉప్పలూరు కసరం వెంకట్రామనాయ్యమృతికి మూడువారాలవాడు దారినబోయ్యే ఎవడి చేతనో పంపాడట పోస్టుమేన్. గత రెండు వారాలుగా పోస్టుమేన్ రాలేదూ, పత్రికా చేర్చలేదని వ్రాశాడు.

పొదలకూరు పోస్టుమేస్టరుగారు విచారించి యికనైనా సక్రమంగా చేర్చేట్టు ఏర్పాటు చేయవలెను. —మే నేజరు.

## వి. పీ. ల పద్ధతి చాలా అధ్వాన్నంగావుంది.

1941 లో పంపిన వి. పీ. లు 709
ఇందుకు డబ్బువచ్చినవి 230
వాపసు వచ్చినవి 479

★

పైలెక్క చూస్తే యెంతఘోరంగా వుందో చూడండి. పోస్టాఫీసుకు పది మైళ్లలోనే వుండే గ్రామానికి పోస్టుమెన్ ఒకమాటు వి. పి. ఎత్తుకెళ్లి యింటివేపున మీద సంతకం పెట్టించుకొస్తాడు. తిరుగా బీటుకు పోయినప్పుడు పోస్టుమెన్ ఆమాట ఎత్తడు. చందాదారు చచ్చినట్లు 7 రోజాల లోపల సొమ్ము పోస్టాఫీసుకు పంపి వి. పి. తెప్పించుకోవాలె. ఇది సాధ్యమా?

★

చందాదారులుగూడా వకటి గమనించాలె. చందా అయిపోయింది తిరుగా చందా పంపకుని తెలపగానే చందా పంపాలె. లేదా ఫలానప్పుడు పంపతానని కార్డు వ్రాయాలె. ఏసమాధానం లేకపోతే వి. పి. లు పంపడం, అవి వాపసుకావడం జరుగుతున్నది.

ఈకారణంతో పల్లెటూళ్లలో పత్రికా ప్రచారం హెచ్చుతూనా తగ్గిపోతున్నది.

★

ఆరవదేశంలో 50 వేల చందాదారులుండే పత్రికలున్నవి. మనదేశంలో పట్టుమని 10 వేలు గాదుగదా! అయిదువేలు చందాదారులుండే పత్రికలులేవంటే ఆంధ్రులుసిగ్గుపడాలె. ఆంధ్రులుఆత్యున్నతులంటాము, ఆంధ్రరాష్ట్రం కావాలంటాము, లేకపోతే బల్లగుద్దుతాము, కార్యాచరణకు వచ్చేటప్పటికి మనకంటే వంజగొడ్డులేదు.

అభ్యున్నతినిగోరే ఏజాతైనా పత్రికా ప్రచారంలో వెనుకబడ్డదంటే ఇక తీసివెయ్యి.

ఆంధ్రయువకులారా! భావ్యభ్యున్నతంతా మీ భుజస్కంధాలమీదవుంది ఏంచేస్తారో?

మేనేజింగ్ ఎడిటర్,
జమీన్ రైతు.

—

## మందులు — మాకులు

★

### మెడక్రింద గ్రంధులకు

మెడక్రింది గ్రంధులు ఎన్ని దినాలునుండి ఉన్నాసరే, ఎట్టి స్థితులలో ఉన్నాసరే, నెల్లూరు తాలూకా కోడూరు వాస్తవ్యులు దుగ్గిశెట్టి పిచ్చయ్యగారు ఆదివారం ఉదయం చెవులో పసరు పోస్తారు. రెండు వారాల్లో పూర్తిగా నెమ్మదిస్తుంది.

### కామెర్లకు

పచ్చకామెర్లు, పూదుకామెర్లు, బుడ్డకామెర్లు, పచ్చ కామెర్లు మొదలగు కామెలవ్యాధులు ఎక్కడా కుదరక తీవ్ర అవస్థపడుతున్న తర్వాత గూడా బుచ్చిరెడ్డిపాళెం వైద్య సుబ్బయ్యగారి మందుతో తప్పక కుదురుతుంది. డబ్బు తీసుకోడు. ఉచితంగా యిస్తాడు.

# జమీన్ రైతు

## 24-4-1942

## హెచ్చుపంటను పండించాలె.

●

యుద్ధం మనదేశాన్ని సమీపించింది. కావున ముఖ్యంగా కూడూ, గుడ్డ సమృద్ధిగా చూచుకోవాలె.

మనదేశానికి సంవత్సరానికి 265 లక్షల టన్నుల బియ్యము కావలెనని అంచనాలెక్క వేశారు. ఇందుకుగా బర్మా, సయాము, ఇండోచైనా, మున్నగుచోట్లనుండి 14 లక్షల టన్నుల బియ్యము వస్తుండినవి. ఆ దేశాలు జపాను చేతికి పోయినందున అవి నిలుచుకున్నవి. గత సంవత్సరం పంటలు తగ్గినందున మామూలుకంటే 9 లక్షల టన్నుల బియ్యము తగ్గిపోయినవి. కావున గతసంవత్సరం యితర దేశాలనుండి వస్తున్నవిగాని, ఇక్కడ పంటలో తగ్గినవిగాని 23 లక్షల టన్నుల బియ్యం తగ్గిపోయినవన్నమాట. అంటే 276 లక్షల బస్తాల బియ్యము తగ్గిపోయినవి. అనగా 552 లక్షల బస్తాల వడ్లు తగ్గిపోయినవి. ఇవిగాక గోధుమలు ఇతర దేశాలకు పోయినందువల్ల అవీ చాలినన్ని లేవు. అందువల్లనే ఎగుమతులునిలిపి ధరలు వాటికి కంట్రోలు పెట్టారు. ఈ కారణాలతోల భోజనపదార్థాలు తగ్గిపోయినవి.

ఇక గుడ్డ సంగతి చూస్తామంటేనా యిటీవల లెక్కల ప్రకారం సంవత్సరానికి ఏ పదికోట్ల రూపాయల గుడ్డో ఇతరదేశాలనుండి వస్తుండినది. తక్కినది మనదేశంలో తయారు అగుచుండినది. గత రెండుసంవత్సరాలనుండి యుద్ధంవల్ల పరాయిగుడ్డ నిల్చిపోయినది. మన మిల్లులు చాలామట్టుకు సైన్యానికి గుడ్డను తయారు చేయవలసివచ్చింది. కావున గుడ్డ గిరాకీ చాలా ఏర్పడ్డది. ఇంకా యీయుద్ధం రెండుమూడేళ్లు జరిగేయెడల గుడ్డకు యెంత కటువేర్పడుతుందో చూడండి.

కావున దేశంలో కూడూ, గుడ్డ సమృద్ధిగా నిర్మించుకోకపోతే చాలాబాధపడుతారు. ఏ గ్రామానికి ఆగ్రామం స్వయంపోషకంగావుండాలని గాంధిగారెప్పటినుండో ఘోషిస్తున్నారు. దానిఅనుభవం నేడు తెలుస్తున్నది.

కావున దేశంలో ప్రజలు చేయవలసినవి రెండు. కూడూ, గుడ్డ. దీనికి ఏంచెయ్యాలె? ఎక్కువ పంటలు పండించాలె. ఇంటింటా రాట్నాలు పెట్టి నూలు తయారు చెయ్యాలె. పంటలలో గూడా ఆహారపదార్థాలు, మనకు చాలినంత ప్రత్తి, కూరగాయలు నూనెగింజలు, పండించాలె.

దీనికి ప్రభుత్వసహాయంగూడా అవసరం. ఈసూత్ర ప్రభుత్వంవారొక ప్రకటన చేశారు. అనాధీనం భూములలో శిస్తులు లేకుండా మూడేళ్ల వరకు ఆహారపదార్థాలు పండించుకోవచ్చునని. ఇదిచాలదు. అధీనాములు ఏవేవో వెంటనే నిర్ణయించి గ్రామాల్లో ప్రకటించాలె. అవి పది సంవత్సరాలైనా రైతు స్వాధీనంలో వుంటేగాని రైతు ఎరువో వేసి శ్రమపడి సాగుచేసుకొని ఫలితానికి నోచడు. వాటికిగూడా శిస్తు లెక్కకు వివిధ సంవత్సరాలు చేయించాలె. నేలవాటిలు బావులు గోడలు కట్టుకొనుటకు తగిన రూపాయలు అప్పుగా యిప్పించాలె. అప్పుడుగాని అధీనములు సాగుకావు. దీనికి వ్యవసాయ

## ఏది నిజం?

గూడూరు ప్రెసిడెంటు యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారు జమీన్ రైతు మానవస్థం కేసు సాక్ష్యంలో "ఇంచుమించు మూడు సంవత్సరాలు జమీన్ రైతుకు నేను చందాదారుగా ఉండినాను. 4, 5 నెలలక్రిందటివరకు చందాదారుగా ఉన్నాను" అని చెప్పినారు.

కుమస్తానుబెట్టి వెతికించి తేల్చిన జమీన్ రైతు లెక్క ప్రకారం చూస్తే 7-3-41 నుండి 12-12-41 వరకు మాత్రం లక్ష్మీనారాయణరెడ్డిగారు చందాదారుగా ఉన్నట్టున్నా, ఇందుకుగా చందా రు 3-8-0 లు బాకీవుండగా 0-8-0 లు మాత్రమే ఇచ్చినట్టున్నా, రు 2-14-0 ఇంకా బాకీఉన్నట్టున్నా తేలుతుంది.

జర్నలిజంలో ఆరితేరి మార్కు ధనవాలను సంపాదించుకొని, అంతర్జాతీయ మార్కెట్టులో విశ్వవిఖ్యాతి చెందిన ఓ గూడూరుపట్నమా! ఈరెండువాదాల్లో ఏదినిజం?

★

వెన్నెలపోడు హెడ్‌మాస్టరు విషయం పత్రిక్కు సంబంధించిందికాని, వ్యక్తులకు సంబంధించింది కాదని, పత్రికపార్టీ బల్లగుద్ది వాదిస్తుంది.

అక్కో! అది ఏ ఒకరిద్దరు వ్యక్తులమధ్య పొక్కిన తిరుగులాటగాని, పత్రిక్కు ఏలాటి సంబంధంలేదని మరోపార్టీ ఘంటాపథంగా చెప్తుంది.

కుమ్మరి పురుషులాగా యేటులూరా అంటుని చంద్రశేఖరరెడ్డిగారూ; ఇందులో ఏది నిజం?

— —

మే 25 వ తా॥ 6 గం॥కు సత్రంవద్ద సభలీగుతో అధికారాన్ని పంచుకోంటామని మద్రాసు కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టీచేసిన తీర్మానం మీద చర్చ.

—వెన్నెలగంటి రాఘవయ్య.

---

గాక, డి.పి.డబ్లు శాఖ ప్రజలకు చాలా తృప్తి కలిగించాలె. ఒక్క గోదావరిలోమాత్రం 3 లక్షల యకరాలు ఈప్రకారం క్రొత్తసాగుకు భూమినిర్ణయం జరిగినట్టుంది. మరెక్కడా ఆ నిర్ణయం ఇంకా జరగలేదు. వ్యవసాయశాఖ ఏమేమో సమీపిస్తున్నది. వెంటనే ఆ ప్రయత్నం జరగాలె

దేశంలో చాలాభాగం జమీందార్ల చేతులో వుంది. అక్కడనీటివసతులుగలిగిన సాగుకు అధీన భూములెన్నో ఇష్టాఫారిల్చి బంజర్లుగా వుంటున్నవి. కావున ప్రభుత్వంవారు వెంటనే జమీందార్లతో మాట్లాడి అధీనములుగూడా శిస్తులు లేకుండా సాగుకు ఇచ్చేట్టు ఏర్పాటు చేయాలె.

ప్రస్తుతం రైల్వేవాగనుల సప్లయిలులేక ఎక్కడధాన్యం అక్కడనిల్చిపోయి వున్నది. ఎక్కడకు ఎంతెంతధాన్యం కావాలో అనిర్ణాంరవాణాకు రైల్వే సదుపాయాలుగూడ ప్రభుత్వం వెంటనే చెయ్యాలె. లేకుంటే పండిన పంటను అమ్ముకోలేని రైతు తిరుగా పండించడానికి ఏమి వుత్సాహం వుంటుంది?

ఈ సందిగ్ధకాలంలో అధికారులు, ప్రజల యొక్క అవసరాలను ముఖ్యంగా గుర్తించి మెలగాలె. రైతులు జీవించానికి తిండిలేక్కేదాకలు. యుద్ధంవల్ల యితరదేశాల్లో తిండికి దొరక్క ప్రజలు చాలా బాధపడుతున్నారు.

"నీవు నాగలిబట్టి నేల దున్నకపోతే రాజాధిరాజులకు రాలునా గింజైన"

అన్న నుడి నేడు సార్థకావొచ్చింది. పంటలు పండించండి. ఇంటింటా రాట్నాలు పెట్టండి. ఇదే నేడు రైతుల ముఖ్యకర్తవ్యం.

—

## నమ్మ - నమ్మకపో!

### చచ్చినమనిషి బ్రతికాడు

మాచర్లవాసి మేడం నాగిరెడ్డి 20 సం॥ క్రిందట చనిపోయినాడట. ఆప్పుడే యోగులొకరొచ్చి తీసి బ్రతికించారనీ, ఎక్కడెక్కడో వుండి ఇప్పుడు స్వగ్రామం వచ్చాడనీ, గుర్తులు, ఆనవాలు పోల్చి అతనేనని నిర్ధారణ చేశారు.

### బండిచక్రమంత పువ్వు

సుమాత్రా ద్వీపంలో "రాఫిల్సియా ఆర్నాల్డి" అనే పెద్దపువ్వు వైశాఖం 3 అడుగులు వుంటుందట. దీనిబరువు 5 వీశలదాకా వుంటుంది. దీనిలో రెండుగాలన్లనీరు వుంటుందట.

### ఏనుగులకు శిక్ష

అమెరికాలో ఆరోగ్యానికి భంగంగా రెండు ఏనుగులను దాపిట్లో కట్టివేశాడని ఒకరికి జైలుశిక్ష విధించారు. అట్లయితే 4 ఏనుగులను కట్టినే వెంకటగిరికో?

### గురకకు శిక్ష

విమాన రక్షణాశ్రయంలో ఒకడు గురకలు పెడుతూ నిద్రపోతున్నందుకు, ఇతరుల నిద్రకు భంగం కలిగించిన నేరంక్రింద లండన్‌లో ఒక మేజిస్ట్రేటు వారంరోజులు జైలుకుపంపారట.

### లండన్‌లో పూరిగుడిసెలు

యుద్ధానికి పూర్వం లండన్‌లో రెండు పూరిగుడిసెలు ఉండేవట. వాటికి కప్పువేయ్యాలంటే ఆ దేశంలో ఆ పెక్కని తెలిసిన మనిషికి గతిలేదు. అక్కో! ఇంతేనా లండనంటే?

క॥ లండను లండ నటంచును
ఖండాంతరములను దనర
ఖంగున మ్రోగన్
లండనులో యీ నేర్పరి
లెండుపడిన ఇంక దీని
లెక్కింపనేలా?

—

## ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఎన్నికలు.

| | |
|---|---|
| 1. ఓటర్లలిస్టు ప్రకటనకు ఆఖరుతేది | 20-4-42 |
| 2. జిల్లాసభ్యుల నామినేషన్లు | 28-4-42 |
| పరిశీలన | 29-4-42 |
| 3. జిల్లా సభ్యుల ఎన్నికలు | 6-5-42 నుండి 9-5-42 వరకు |
| ఓట్ల లెక్కింపు | 10-5-42 |
| ఫలితముల ప్రకటన | 11-5-42 |
| 4. జిల్లాసంఘసభ్యులు ఆ॥ భా॥ రైతు కమిటీ ప్రతినిధులనెన్నుకొనుట | 12-5-42 |
| 5. రాష్ట్రసంఘసభ్యులు అఖిల భారత కిసాన్ కమిటీసభ్యుల నెన్నుకొనుట, ఆ॥ భా॥ రై॥ సంఘఅధ్యక్షుని సూచించుట | 15-5-42 |

చేగిరెడ్డి బాలిరెడ్డి,
కార్యదర్శి.

—

## కడపటి వార్తలు.

—

మెడగాస్కర్ జపాన్ చేతికి యివ్వము అని ఫ్రెంచి కొత్త ప్రభుత్వం అన్నది.

★

మద్రాసు శాసనసభ్యుల పార్టీ మీటింగ్ 23 తేదీ మద్రాసులో జరిగింది. స్వాతంత్ర్యంయింకా రైతులకు రాలేదు గాని ముస్లింలీగుతో రాజీపడైనా ప్రతిష్టంభన తొలగించాలనీ, మద్రాసు రాష్ట్రానికి యుద్ధోపద్రవం దగ్గరుందికాబట్టి మద్రాసు మంత్రివర్గాన్నైనా ఏర్పరచడానికి అఖిలభారత కాంగ్రెసు ఆజ్ఞ యివ్వాలనే ధోరణిలో వున్నట్టు లీలగా తెలుస్తుంది.

★

మద్రాసుకు ప్రస్తుతం వుపద్రవం తప్పిందిగాన తిరుగా కొన్ని ప్రభుత్వశాఖల ఆఫీసులు మద్రాసుకు వస్తాయనీ, హోటళ్లు వగైరా ఇబ్బందులు తప్పుతున్నాయనీ వార్త.




విమర్శకుడు

మున్సిపాలిటీ నెల్లూరిని ప్రభుత్వంవారు కాపాడనున్నారు. మ్యునిసిపాలిటీవారు 14 లేది ప్రత్యేక మీటింగు పెట్టి నెల్లూరులో మతకలహాలతో తగలబడే యిళ్లు చల్లార్పడానికి అత్యవసరం కాబట్టి దీన్ని యిక్కడే వుంచమని కోరారు.

ఒక్క అన్నదేవుల రామిరెడ్డిగారు మాత్రం మనకు అక్కరలేదు ప్రభుత్వానికి యిచ్చివేయమన్నారు. కారణం ఆ లారీమీద దురుద్దేశ్యం గాదు ఆతీర్మానం తెచ్చినవారిమీదుండే వ్యక్తిద్వేషంతో కాబోలు?

ప్రజావసరాలను, ప్రజాశ్రేయస్సును, ప్రజాభిప్రాయాన్ని, తెలుసుకోలేని, ఈలాంటి వ్యక్తులను విమర్శించేదానికంటే ఈలాంటివారిని ఎన్నుకొన్న ఆ మూలప్పేట రేటుపేయర్సునే విమర్శించడం బాగుంటుందేమో?

★

గతసంవత్సరంకూడిన గూడూరు రైతుసభలో "రైతుసభలకు రాజకీయసంబంధ ముండకూడ"దన్నారు. ఆకే గ్రిడ్లూరు వెంకట్రామయ్య ప్రభృతులు, ఆకే యర్రంరెడ్డి, ఆకే గలిటీదొర వున్న మొన్నటి గూడూరు రైతుసభలో "రైతుల ప్రతినిధితో క్రిప్సు సంభాషించలేదనీ, వైస్రాయ్ కౌన్సిలు విస్తరణలో రైతుప్రతినిధికి స్థానం యివ్వలేద"ని తీర్మానించారు.

కల్తీలేని పరిశుద్ధమైన రాజకీయ ధోరణియున్న పై తీర్మానాలగూర్చి గలిటీదొరగారేమంటారు? అది రైతుసభ కాదంటారా? వచ్చినవారు రైతులు కాదంటారా? తీర్మానాలు ప్రతిపాదించినవారు రైతులు కాదంటారా? అసలు ఆతీర్మానాల్లో రాజకీయమే లేదంటారా?

మీరెన్ని తిప్పలు తిప్పినా రైతులను, రైతు సంఘాలను రాజకీయవాసన లేకుండా చెయ్యగలరా?

★

హిందూసభవారు, భయవిహ్వలులై లేచిపోయిన దాడివారివీధి, కుమ్మరవీధి, సెత్తవీధి, గుమ్మపాటివారివీధి, బారకాసు, ప్రదేశాల సంగతేమను గూర్చి ఈ రెండుమూడు మాసాలుగా ఏమిఏర్పాట్లు చేశారు? గుమ్మపాటివారి వీధిలో మొన్న మొన్న గూడా లూటీలుపోతుంటే పోలీసుపలకదాయె, సభవారు జోక్యం పుచ్చుకోకపోయిరి. అందువల్ల గుమ్మపాటివారివీధి మధ్యలో మూడుయిండ్లు మహమ్మదీయులకు అనుమానం గాఅమ్మకానికున్నవి మొన్న- అందువల్ల అక్కడున్నవారికి భయం హెచ్చింది. ఇతరిక్కడ నలుగండ్లు పూరికే ధారపోసి పోవలసిందే. సెత్తవీధిలో దేముడిగుడి, దానిఉపాంగాలు యేమయినవో చూడు! 49 వేల హిందువులకు వాయిశ్వాస్తి వహించిన నివు ఏంచెయ్యాలో తెలియక, చేతగాక, మైనారిటీతో కూర్చుంటే మార్గాంతర మేమి? మ్యునిసిపాలిటీవున్న రు 48 వేలు చెల్లించేటప్పటికి పాయసెంత దుమ్మెత్తిపోస్తారో చూడండి! వలసపోయిన ఆ వీధుల్లోకి హిందువులను చేర్చి వారి రక్షణ ఏర్పాట్లు చేయడమో, అది వీలుగాకుంటే ఆ యిండ్లన్నీ ఇతర పేటలనుండి వచ్చియుండే మహమ్మదీయులకు యిచ్చివేయుటమో చేస్తే బాగుంటుంది. లేకుంటే మీరు ముమ్మందు కఠిన విమర్శలకు గురికావలసివస్తుంది సుమా!

★

నారపాటులంటే ఎట్లాటిది? అని ఒకస్నేహితుడు ప్రశ్నిస్తున్నాడు.

సమాధానమిది:-

మొన్న వి.ఆర్. హైస్కూలు పరీక్షలు జూన్ 17 లేది ప్రారంభం. ప్రశ్నాపత్రాలు సెటప్ చేసి సన్నాహాంలో వుండుటకు యితర టీచర్లకంతా హెడ్‌మాస్టర్ సర్క్యులర్ పంపాడు. అందరు చూచుకొన్నారుగాని 3-వ ఫారం టీచరుకు అది అందలేదు. ఆమాటఎవరూ గమనించలేదు. 17 లేది 3-వ ఫారం పిల్లలంతా టీకుటాకులతో వచ్చి కూర్చున్నారు. కాని ప్రశ్నాపత్రాలేవి? ఒకరి మొగం వకరు చూచుకొన్నారు. పరేశంటే పరేశే అనుకొన్నారు. దొంగకు తేలుకుట్టినట్టు సర్దుకొని పిల్లకాయలను ఒకే పనవల్లారా! ఎల్లుండి రండి అన్నారు. ఇది హెడ్‌మాస్టరుగారి అజాగ్రత్తంటారు-

దీన్నే నారపాటనిగూడ అంటారు. "నారపాటు ధీమతామపి" అన్నాడు శాస్త్రజ్ఞుడు. ఎవరికైనా ఉండేదేకే.

★

మహమ్మదీయులకొక హెచ్చరిక:—

ఒకవేళ మతకలహాలైనా పురుషుల్లో పురుషులేగాని స్త్రీలజోలికి పోవడం తప్పు. హిందువులెక్కడా ముస్లిం స్త్రీలజోలికి పోయినట్టు మానోటీసుకు రాలేదు. కాని మొన్న గొంతుపిసికిన హిందూస్త్రీ సంగతి వదిలిపెట్టినా చెండ్లమ్మకొనుటకువచ్చిన స్త్రీలజోలికి పోవడంతప్పు. స్త్రీలజోలికిపోతే ఏసంఘమైనా నశిస్తుంది. సీతాదేవి జోలికి పోవడంతో రావణాసురాం నశించింది. పద్మినిజోలికి పోవడంతో అల్లావుద్దీన్ ఏమిగతి పట్టినాడు.

కావున యితరసంఘాలు స్త్రీలపట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా కట్టుబాట్లు చెయ్యాలె.

★

హిందూ మహమ్మదీయులకు మాదొకసూచన:- యుద్ధోపద్రవ సమయంలో ఇరుపక్షాల వాదాలు, హక్కులు, అట్లా నిల్వలో వుంచుకొని, ఆపద్ధర్మంగా రాజీపడి యుద్ధజాగ్రత్తకైనా సమిష్టిసంఘాలు పనిచేయడానికి ఏంఅభ్యంతరమో చర్చిస్తే బాగుంటుంది. ఏమంటారు?

★

నెల్లూరికి ప్రస్తుతం యుద్ధోపద్రవ భీతిలేదనీ, ఎప్పుడూగూడా బొక్ఖాళీచేయవలసిన పరిస్థితులుండవనీ, సైనికులను ఇచ్చట వుంచేఏర్పాట్లు ఏమీలేవనీ తెలుస్తున్నది. కావున భయంతో ఎవ్వరూ నెల్లూరును వదలవలసిన అవసరంలేదని హెచ్చరిస్తున్నాము.

---

గలాటా క్షేమం:-

23 లేదిరాత్రి జండావీధిలోవున్న హిందువుల ఏకైకసంస్థ వందిగం పురుషోత్తం శాలూకాపర్ణ హావు సందిలి కాలిందని వార్త.

★

లే 23 ది ఉదయం వ్యవసాయశాఖ కార్యాలయంమీద (యూహ్యాలిసాహెబ్ బంగళా) రాళ్ళు రువ్వారు.

★

లే 23 రాత్రి సెత్తవీధిలో శాపురంలేని ఒక హిందువులయిల్లు తగులబడ్డది.

★

వకీలు ముత్తరాజా శ్రీనివాసరావుగారిని పాడిచిన సందర్భంలో గుర్తించిన, అరెస్టుచేయబడిన, మహమ్మద్ బాషు, పాతూరు సబ్‌యిన్స్పెక్టరు అబ్దుల్ ఖాదరుగారి తమ్ముడటనే!

★

18 లేది కూరగాయల మార్కెట్టువద్ద కత్తిపోటు తిన్న యస్. కె. వజీరల్లీగారు తెలువులోవున్న రవిమ్మ్యబోర్డు గుమాస్తాఅట.

★

టప్పుకాయి పాతపర్యాయములైన మహమ్మదీయుని యింటిమీదకు మహమ్మదీయ రౌడీలు మూగుతున్నారేమిటా అని వారిలోనే గుసగుసలు.

# అవీ - ఇవీ

## అల్లూరులో ఘోరం.

అల్లూరుడాక్టరుయింట్లో హరిజన స్త్రీ పోయిందనీ, ఈసందర్భంలో యూనాయుడు కె. టి. ఆస్పత్రిలోవుండే (1) మస్కెం శ్రీరాములు, (2) ఏమగంట్ల లింగడు, (3) కామీటి పెంచెలు, (4) యింద్ల జాలడు, (5) గూటూరి లింగడు, (6) యూకనేరి సంజీవిగాడు, (7) మన్నెపల్లి పర్సిగాడు, (8) మన్నెపల్లి లక్షుంగాడులకు జేవార్లను 21 లేది రైటరు తీసుకొని చేతులను కట్టకట్ట కాగే నూనెలో పెట్టారని, 23 లేది డి. యస్. పి. తో మెన్నెలకంటి రాఘవయ్యగారు చెప్పి విచారించమని కోరిరి. వారు విచారిస్తానన్నారట.

## వేగూరు దొంగతనం

వేగూరు పచ్చిమ్మ నాయకుడైన యం. బాల సుబ్రహ్మణ్యం (జైలులో వున్నారు) గారి బావమరిది ఎద్దుల వెంకటప్పయ్య యింట్లో 16 లేది రాత్రి కన్నంవేసి రు 500 లు రొక్కం, రు 500 సామాను సంగ్రహించుకపోయినారట.

★

## వేగూరు వస్త్రాపహరణం కేసు

వేగూరు పచ్చిమ్మలోచేరని కరేటి లక్ష్మమ్మ, బావిదగ్గ నీళ్లుచేదుతుండగా ఆమెగుడ్డలిప్పి మాన భంగంచేసికృష్టావతారిణి వాగూరు వర్సమ్మగారు ఆచీరను అపహరించి పొన్నచెట్టు ఎక్కిందనీ, పిర్యాది లక్ష్మమ్మగారు బావిదగ్గరనుండి యింటివరకు పట్టపగలు దిసమొలతోనే పోయిందనీ, కుండలు పగలకొట్టారనీ మున్నగు నేరాలు మోపాడు 9 మంది స్త్రీలమీద. వారిలో 4 గురికి చెరిరు 10 జుల్మానాగాని, చెల్లించకపోతే 10 రోజులు శిక్షగానీ, వస్త్రాపహరణం చేసిన వాగూరు వర్సమ్మకు రు 25 జుల్మానాగాని, 25 దినాలు శిక్షగాని విధించిరి. వీరి జుల్మానా చెల్లించక 7 లేదినుండి 16 లేదివరకు శిక్ష అనుభవించి వచ్చిరి. ఇందులో పసిబిడ్డలతల్లులుగూడా 3 గ్గురు జైలుకేగిరి.

ఆ జైలుకేగిన స్త్రీలు.

(1) గోడ నాగమ్మ, (2) కాగోల్లు చెన్నమ్మ, (3) గంగపట్నం రామమ్మ, (4) వాగూరు వర్సమ్మ, (5) గోడ సుబ్బమ్మ. —ఓ. వి.

## కోమరికి గడ్డివాము కాల్చుట.

ఈవూళ్లో గూడూరు సుబ్బరామిరెడ్డి అనే ఒకవ్యక్తి ఉన్నాడు. ఇతను అందరితో మంచిగా వుంటాడనుకోవాడు పాపం!

తత్ఫలితం:—నిరుడు గాక మొందటేడు ఇతని కొటాము తగులబెట్టారు. గత సంవత్సరంగూడా కొటాం తగులబెట్టినారు. ఈ సంవత్సరం మప్పు తగులబెట్టారు. 15 లేది రాత్రి తిరుగా యితని వాము తగులబెట్టినారు.

మహా పగబట్టే నాగుపాము కైనా ఒక దశాకరుస్తుందిగాని, రామ! రామ! ఈలా బ్రతికినంత కాలం కాటువేస్తుందా! —పాయసం.

## నెల్లూరుజిల్లా రమీయా, జైనా మైత్రీమండలి మహాసభ

పైమహాసభ నెల్లూరుపురమందిరాన 26-4-42 లేది ఆదివారమునాడు, ఆంధ్రప్రభ సంపాదకులగు న్యాపతి నారాయణమూర్తిగారి అధ్యక్షత క్రింద జరుగును. సభా ప్రారంభోత్సవం బెజవాడ గోపాలరెడ్డిగారిచే జరుపబడును. కొందరు మహిళానాయకురాండ్రను గూడా ఆహ్వానించియున్నాము.

ఎల్లరు సభకు విచ్చేయవలెను.

—దువ్వూరు బలరామిరెడ్డి.

---

ఫ్లాట్లుగాని ● బాడుగకు గాని. క్రయానికి గాని. ఇవ్వబడును.

నెల్లూరులోవుండు న్యూటాకీ పిక్చర్ పాలస్ అనే సినిమాహాలును, అన్ని పరికరములతోటి బాడుగకుగాని, విక్రయానికి గాని యివ్వబడును.

వివరములకు:

సౌదాగర్ అహమద్ ఖాన్.

ప్రొప్రయిటర్,
న్యూటాకీపిక్చర్ పాలెస్,
నెల్లూరు.

---

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్షనిదర్శనం

అయిదు ప్రశ్నలువ్రాసి కవరులోయుంచి పైన సీళ్లువేసి పంపిన దేవీ మహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరు సహా పంపుటకు రు 1-8-0


శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
తెంపు, అగ్రహారం, కుని.

---

TRADE MARK REGISTERED
PROP: P. P. REDDY.

గాంధి రైస్ స్టోర్సు,
అత్తిలోటు అగ్రహారం నెల్లూరు

---




ఒకసారి "వెల్‌కమ్‌బీడీ" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు—

---

చర్మరక్షక

సమస్త చర్మవ్యాధులకు వాడుడు.

చర్మరక్షకడిపో,

కామాక్షీనగరము - నెల్లూరు.

---

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

జమీన్ రైతు పత్రిక

సంవత్సరం చందా రు 4-0-0
అర్ధ సంవత్సరానికి 2-4-0

# మద్రాసు జాబు

—మా మద్రాసు విలేకరి.

"గ్రామాలకు మరలండి" అని గాంధిమహాత్ముడు ఏనాడో అన్నాడు. అది మద్రాసుప్రభుత్వం ఆచరణలో పెట్టింది. మద్రాసుజనం సుమారు 5 లక్షలమంది చుట్టుప్రక్కల పల్లెలకు తరలిపోవడానికి వెళ్లారు. కాని, వాళ్లు అక్కడ పడే కష్టాలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతూంది. నిరుద్యోగం - దరిద్రం - ఆకలి తప్ప మరేమి కనిపించడంలేదు.

అయితే భాగ్యవంతునికి ఎక్కడున్నా భగవాను గాని చేతిలోవుండే కాసులు కాపాడుకునే దెట్లవా? అనే భయంమాత్రం వారికి ఎక్కువగా నేవుంది.

★

ఈయుద్ధాన్ని ఒక అవకాశంగా తీసుకొని స్వార్థపరులు విపరీతంగా ధరలు పెంచేయడం గేదప్రజలకు అందుబాటులో లేకపోవడం మరీ దుర్భరంగా వుంది.

★

ఇదివరకు రూపాయికి చిల్లరగూడా కరువైపోయింది. 7 లక్షలజన్నవమహానగరంలో చిల్లరవుంటే నేలదుగుసెట్టు లేకపోతే మాట్లాడకుండా జల్లిపోఅని వుంది.

అందులో ఎద్దుర్దుకలరూపాయవుంటే చెల్లదంటారు. తీరా చిల్లరతోపోతే అంతా యిబ్బంది రాశ్రి. అదికూడా దొరకడం కష్టం. చాలమట్టుకు హోటళ్లు మూసిపారవేశారు. ఇక హోటళ్లు సంగతి అలావుంటే పప్పు, బియ్యం, మున్నగు ఆహారపదార్థాలు, దొరకడం చాల కష్టంగా వుంది. ఒకవేళ అవిదొరికినా కాయగూరల కొరత ఏర్పడింది.

ప్రభుత్వం పత్రికల్లో ప్రజలకు ఏమీ కొరవాలేకు అంతా ఏర్పాటుచేస్తాం అని ప్రకటనలే గాని యిక్కడేమీ కనపడదు.

వట్టిప్రకటనలతో పని జరగదు. ప్రభుత్వం వెంటనే ప్రజలకు హామీ యివ్వాలి. తక్షణమే సహాయం చేయాలి. అది ప్రజలకోరిక.

★

'బ్లాకౌట్' పద్ధతి మంచిదికాదని అపాయం తోచిన ప్రదేశాల్లో పెద్దవెలుగులాంటిది సృష్టిస్తే శత్రువులకు దిక్కుతోచదు. ఏమిచేయడానికీ తోచకుండా ఎక్కడబాంబులు వేయడానికి తెలియకుండా పోతుంది. అని అమెరికాలో శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. కాని యింకా అది ఆచరణలోకి రాలేదు. వస్తే బాగుండును. ఈ బ్లాకౌట్ మూలాన దొంగలయిండ్లు భద్రంగా వుంటవా? ఇండ్లలో దొంగతనాలవ్వడే చోరగ్రహణమూ తున్నవి.

★

'బ్లాకౌట్' వల్ల సా॥6గంటల తరువాత బైటకు పోవడానికి కష్టంగావుంది. బీదప్రజలకు సామాను కొనడానికిపోతే అంగళ్ళు మూసివుంటం మరింతకష్టం కల్గిస్తుంది. 7 గంటల తరువాత బస్సులులేవు. బ్లాకౌట్‌వల్ల మద్రాసు సినిమాలు చాలామట్టుకు మూసిపారవేశారు. వచ్చినవాన్నిగూడ సా॥ 6 గంటలకుపైన దపాసం చేయకూడదు.

★

పిల్లి పిల్లలుపెట్టి పిల్లల్తో యిల్లిల్లు తిరుగునట్లు మద్రాసునుంచి బైటకుపోయినవారు సామాన్లతో ఒకవూరినుంచి యింకోవూరు తిరగడంలో సరిపోతోంది పాపం! మరి ఈయుద్ధం ఒకదినం, రెండునెలల్లో ముగిసేదికాదు. మొన్న రూజువెల్టు యీయుద్ధం 3 సంవత్సరాలు జరుగుతుంది అన్నాడు. అసాటే చర్చిల్ మహామంత్రి పాడాడు. ఇంగ్లీయాకు 1943 లో డేంజర్ అన్నాడు. కదా! ఈ రెండుమూడు సంవత్సరాలు ఈ వెళ్లిపోయిన ప్రజలగతి ఎట్లా? ఇంతకూ సత్యమూర్తి మేయరుగా వున్నప్పుడు మద్రాసును భూలోకస్వర్గం చేస్తానన్నాడు. ఆనాడుస్వర్గంఅయినా కాకున్నా, ఈనాడు చెక్కిరిత్స్య కెట్టిపోయాంలో భూలోక నరకం మాత్రం అయింది.

★

ఒకవేళ ఎవరన్నా ధైర్యంగా వుండాలన్నా హోటెలు మొండికైకూడా హోటళ్లులేక, వస్తువులు దొరక్క, మనుష్యసంచారంలేక్క యేలా వుండి బ్రతికడం?

★

నిన్న యీదినం వార్తలప్రకారం మద్రాసులో కొంత అలజడి తగ్గుతున్నట్లు తెలుస్తుంది.

—

## మద్రాసు పత్రికల మార్పులు.

వాహిని:- కార్యాలయాన్ని తాత్కాలికంగా మద్రాసునుండి మారుస్తున్నామని 19తేది వాహినిలో చెప్పారు.

ప్రజామిత్ర:- కార్యస్థానం గుంటూరుకు మారుస్తున్నామని 19 తేది ప్రజామిత్రలో ప్రకటించారు.

కాగడా:- ప్రస్తుతం ఆపినామన్నారు.

త్రిలింగ:- యుద్ధోపద్రవకారణంగా "త్రిలింగ"ను తాత్కాలికంగా నిలిపినామని 20 తేది పత్రికలో ప్రకటించారు.

—

## వెంకటగిరి రాజాగారి యుద్ధఫండు విరాళము

శ్రీ వెంకటగిరి రాజాగారు మద్రాస్ గవర్నరుగారి యుద్ధనిధికి మళ్లీ రు 2000 లు విరాళమిచ్చినారనియు, ఈ ద్రవ్యములో రు 500 లు విశాఖపట్నం, కాకినాడలలో విమానదాడిచే గాయపడినవారి కొరకు ప్రత్యేకించిరనియు, మిగతది యుద్ధభూమియందలి ఇండియన్ సైనికుల సౌకర్యాల కొరకూ వినియోగింప బడునవియు, జిల్లా మేజిస్ట్రేటు వి. డబ్లు. డే గారు తెలుపుచున్నారు.

# చిత్రసమీక్షణం

—●—

—పినారు కామేశ్వరరావు.

బర్మా కాందిశీకుల సహాయార్థం 18 తేది పుర మందిరంలో "చిత్రనళీయం" ప్రదర్శించారు. చిత్రనళీయమైనా అనాటకం చిత్రనళీయంగా కనిపించిందనడంలో పొరపాటులేదు. ఎంతటి గొప్పవారికైనా తప్పులుంటాయిలెండి; ఏకోణాన్ని - పాపం! దమయంతికి ఇచ్చిన ఆటక్కడీకైనా ముందుగా మేయిలర్ (సూత్రపువాడు) ముఖం చూపి వుండకూడదా? ఆమెగారి మేకప్ ఏమీ బాగుండలేదనాలె.

కేవలము నలదమయంతులకు అర్థచంద్రప్రయోగం. కావించినతదనంతరం వారు అరణ్యము ప్రవేశించబోవునపుడు దమయంతికి పాలబెంగాలి ధోవతి ప్రసాదించి నలుడికిమాత్రం స్వయంవరం నాటి ఆడక్కమస్లిన్ ధోవతి సెకట్టుకొమటుకు కటిసిమ్ ఇచ్చినదానికి కారణమేమెనా! మరొకమాట! అపాలబెంగాలి ధోవతైనా సరిగ్గా ధరించుటకు అరిగింటముండే కట్టగ ఎత్తి ప్రేక్షకుల ప్రాణాలను విసిగించడ మెందుకు?

పరమపతివ్రత దమయంతి వీరనాయకుని ఆవికారపు చేష్టలను కొలదిసాధైనదూ కుదిపరకూ (పద్యం చదివేంతవరకూ) కంట్రోలు చేసుకోలేకపోయిందే! ఇది ఆమె పాతివ్రత్యానికి కళంకం.

వేదాధ్యయన సంపన్నుండైన ఆ సుదేవునికి పాపం! కొత్త (ఖద్దుఅనుకోకుండా) పొడరు ఒళ్ళంతాఅద్ది బ్రాహ్మణస్వరూపస్స కల్గించివుంటే చాలా బాగుండేది. వంటినిండా బూడిదబూసుకొన్న ఆ వృద్ధాలి (పర్ణాదుడు) తో సన్నాసి మాత్రం సలహాపడి వుండకూడదా?

నాటకాంతంలో నలచక్రవర్తి విమనగెత్తివచ్చి దమయంతి పాదస్పర్శన మాపేక్షించడం చాలకీ భంగంగావుంది.

దీనిలో మంచిఘట్టాలు:—

దమయంతీ స్వయంవరపు సెట్టింగ్ బాగుందనాలె! ఈనాటకానికి అయువు ఇచ్చినవారిలో ఘనమూర్క్యులు వీరనాయకునికీ, సెకండు మార్కులు బాహుకునికీ వెంకవలెనవడంలో అతిశయోక్తి లేదు! వీరనాయకుని గెటప్ చాలాబాగుంది. బాహుకునికి ఆవేషం చాలా సహజంగావుంది! తదితర నటులు "యథాశక్తి" నటించారు.

★

దీన్నిగూర్చి మరొకవ్యాస మొచ్చింది. వచ్చేమారు ప్రకటిస్తాము. —సంపాదకుడు.


## డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ

సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మా. 4-0-0

స్త్రీ సుధ

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

ఆనందసుధ

బలహీనత, సమస్త వ్యాధులకు 8 ఔ॥ 2-8-0

ప్రదరామృతము

స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహ సుధ

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

రక్తసుధ

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

దివ్యసుధ

గర్భిణీస్త్రీల సమస్త వ్యాధులకు 60 మా॥ 4-0-0

సర్వసుధ

ముష్టిసైంధవము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకను శాస్త్రీయముగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితం.







## డాక్టర్ సి. ఎ. కె. చార్య

పల్లు స్పెషలిష్టు

బృందావనం, నెల్లూరు.


ఆంధ్రదేశమునందు నాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్టేషన్ ఫీజు రు. 1-0-0

టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

## పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!

ఎంత తీవ్రంగా ఉండినా సరే!

కాళ్లచేతులు క్షీణించిపోయినా సరే!

ఈమందు వాడిన అమోఘంగా పనిచేయును. పడువారోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఆవ్యాధినుండి విముక్తులగండి.


వారం మందు 5—0—0

డాక్టరు టి మాధవరావు,

(పక్షవాత స్పెషలిష్టు) పంత చేటు - నెల్లూరు.



నకలు మందులను చూచి మోసపోకుడు




# అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుటయందు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్యామృతము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.



## మూలవ్యాధులు భగందరాల స్పెషలిస్టు

అన్నిరకాల మూలవ్యాధులు, భగందరాలు, ఎన్నిసంవత్సరాలనుండి ఉన్నాసరే, ఏలాటి పరిస్థితుల్లో ఉన్నాసరే, ఆపరేషన్ లేకుండా 15 రోజులలో గ్యారంటీగా నెమ్మదిచేయబడును. నేను నెలరోజులుమాత్రమే నెల్లూరులో ఉండును. తర్వాత నా పర్మనెంటు అడ్రసు గుల్బర్గాకు (దక్కన్) వెళ్ళెదను.

డాక్టరు భీసంబయునాయుడు,

81 శిఖరంవారివీధి, పోస్టాఫీసుప్రక్క, నెల్లూరు.

# చీనా - జపాను సంరంభము

## జపాను ఘాతుకాలు

— కే. సోమయ్యగారు

జపాను సైన్యాలు వాంగ్‌పూనదిని దాటవలెనని వచ్చినప్పుడు అక్కడి బెస్తవాళ్లు, నీటిలోమునిగి వారిపావలను ముంచేశారు. అదిగాక చైనా సైనికులు, బెస్తవారి దుస్తులలో, నదిలో తిరుగుతూ, జపాను సైన్యాలను నాశనంచేశారు. చైనా ఆ ప్రతిహతి సాహసం ప్రపంచాన్ని దిగ్భ్రాంతులుగా చేసింది. జపాను బుద్ధిచెప్పాలనుకుంది. చైనా రక్షణస్థలమైన టచాంగ్ అనే కుగ్రామాన్ని 150 విమానాలు దాడిచేసి, పెద్దఅగ్నిగుండం చేసింది. ఇట్టిదాడి ప్రపంచంలో ఇంతవరకూ, ఆఖరుకి స్పెయినులోకూడా కనివిని యుండలేదు. కాని చైనా సైన్యాలు పోట్లాడుతూ తిరోగమనం సాగించినవి. చాపేలో 500 సైనికులు చివరివరకు జపాను కాల్పులకు గురిఅయి, నశించిపోయారు. చాపేఅంతా 8 మైళ్లపొడవున మంటలెట్టారు. ఒకచిన్నపిల్ల చైనాధ్వజం పట్టుకొని 500 సైనికులతో ఆమంటల్లో నశించిపోవడం ప్రపంచమంతా తెలిసినదే!

షాంఘై లొంగిపోయింది. జపాను సైనికులు ప్రతియిల్లూ దోచేశారు. చిన్న యినుపముక్క దగ్గరనుంచి, ఫ్యాక్టరీలు బ్రద్దలుచేసి, అంతా వారిదేశానికి తీసుకుపోయారు. వారికిష్టమైన వారందరిని, కమ్యూనిస్టులని కాల్చివేసి చంపేశారు. కాని, జపాను విజయోత్సవం జరిపినప్పుడు, వారి ఊరేగింపులపై ఎన్నో బాంబులు పడినవి. జపాను ద్రోహులు రోడ్ల మీద హత్యచేయబడేవారు. షాంఘై ఓటమి, చైనాకు విజయంగానే పరిగణించాలి. ఎందుకంటే మొట్టమొదటిసారిగా, శత్రువు క్రౌర్యాన్ని, ఘాతుకాలను, ఎదిరించి నిలబడి 3 నెలలుగా ప్రతిఘటించారు. శత్రువు అపరిమితంగా నష్టపడ్డాడు. చైనాప్రభుత్వం నాన్‌కింగునుండి హాంకౌకుమార్చారు. యుద్ధం యింకా తీవ్రమయింది.

*

"చీనా మడిమలు విరగగొట్టలేక పోయారు" ఇంకా. ఉత్తరచీనా నాన్‌కింగు పడిపోవడంతో వారి అధీనంక్రిందకు వచ్చినా, దక్షిణచైనా యింకా లోబడలేదు. చైనా జాతీయోద్యమానికి పుట్టినిల్లయిన కాంటన్ యింకా లొంగలేదు. 1938 మే నెలలో కాంటన్‌పై దాడి ప్రారంభించారు. కాంటన్ ప్రజల వెన్నెముక విరుగగొట్టాలని, కాంటన్‌లో సైన్యాలు హాంకౌ యుద్ధానికి పంపబడివున్నవి. ప్రజలు నిరాయుధులు, పట్టణం రక్షణరహితం. మే 28 తారీఖున 600 ప్రజలు చనిపోయారు. 300 మందిగాయపడ్డారు. వోంగ్‌షా అనే చిన్న రైలుస్టేషన్‌పై గురిచేసి బాంబులు విడిచారు. కాని అవన్నీ ప్రక్కనున్న రైల్వే కార్మికుల గుడిసెలనే నాశనంచేసినవి. వేలకొలది చిన్నయిండ్లు నాశనమైపోయినవి. పట్టణమంతా పడిపోయిన గోడలు, పెంకులు, మట్టి, పీనుగుల పెంటలతో నిండిపోయింది. రెడ్‌క్రాసు కేంద్రాలు తగిలించుకొని వాలంటీర్లు ప్రథమచికిత్స చేస్తుంటే, నిర్దాక్షిణ్యంగా వారిపై బాంబులు పడవేశారు. విమానాలు క్రిందుగా విహరిస్తూ, అందులోనివారు గుళ్లవర్షం కురిపిస్తూ, ఎన్నింటినో నాశనంచేసినవి. 40 వాలంటీర్లు చనిపోయారు. 50 మంది గాయపడ్డారు. ఆ కాకోజాన్ సన్ - యట్ - సేన్ మెమోరియలు హాలుపై బాంబువేశారు. మే 29 న, 250 మంది చనిపోయారు, 450 మంది గాయపడ్డారు. మే 30 న, 100 మంది చనిపోయారు. 200 మంది గాయపడ్డారు. జూన్ 4 వ తేదీన 100 మంది చనిపోయినవారు, గాయపడినవారు కలిసి. ఈ 2000 మంది పాపం యిళ్లలో దాక్కున్నవారే. ఆనాడు 5 గంటలు వరుసగా దాడి జరిగింది. జూన్ 6 వ తేదీ 50 విమానాలు, పదేపదేవచ్చి, నాలుగుగంటలు దాడిజరిపినవి. 1500 మంది చనిపోయారు. వీధులంతా శవాలతో నిండిపోయినవి. తల బ్రద్దలైనవారు, వికలాంగులు, మొండెములూ, మాంసపుముద్దలు మిగిలిపోయినవి... గంపలతో తీసి పాతిపెట్టవలసి వచ్చింది. బ్రిటిషు, ఫ్రెంచి వ్యాపారసంస్థలవద్ద జనం నిలబడివున్నారు. బ్రిటిషు పోలీసులు వారిని లోపలకు రానివ్వకుండా కాపలా కాచారు. ఆవిధంగా ఆయిదురాత్రులు, చీకటిలో జపాను విమానాలు బాంబులవర్షం కురిపించాయి.

కాని కాంటన్ ప్రజలు భయభ్రాంతులు కాలేదు. రెడ్‌క్రాసు వాలంటీర్లు బాంబులు కురుస్తుండగానే పనిచేస్తున్నారు. మంటలనార్పేవారు మంటలు చల్లారుస్తున్నారు, రైళ్లు, కార్లు, రెయిల్ క్రిసిటీ సంచరిస్తూన్నవి. వార్తాపత్రికలు వెలువడుతూనేవున్నవి. సినిమాలు, ప్రదర్శనాలు, పాడుతూనేవున్నవి. జూన్ 6 వ తేదీన, జాక్‌ఫైన్ అనే అమెరికను చిత్రకారుడు చిత్రప్రదర్శనము జరిపాడు. మేయరు ప్రారంభోత్సవం జరిపాడు. సరిగ్గా ఆ టైముకే జపాను విమానాలు బాంబులు కురిపించాయి. అక్టోబరు 1937, జూన్ 1938 మధ్య ఒక్క కాంటన్ పట్టణంపై 800 విమాన దాడులు జరిగినవి. 5,986 విమానాలు పాల్గొన్నవి. 10,202 బాంబులు విడచినారు. 5027 ఇళ్ళు కూలిపోయినవి. 4595 మంది చనిపోయినారు. 8555 మంది గాయపడ్డారు.

ఈదాడులన్నీ ప్రజల భయపెట్టుటకే. అక్టోబరు నెలలో సైనికదాడి జరిగింది. కాంటన్ భారీ చెయ్యడం చరిత్రలో ఇంతవరకు వినియుండము. కొద్దిరోజులలో 60,000 మంది ప్రజలు ఖాళీ చేశారు. అక్టోబరు 21 తేదీన జపాను సైన్యాలు కాంటన్ ప్రవేశించినప్పుడు 10,000 కంటే ప్రజలు లేరు. ప్రజలందరూ గ్రొక్కిడిలేకుండా, ఖాళీ చేయడం, జపాను పట్టుకున్నతరువాత కొన్నినెలలవరకూ ప్రజలు తిరిగి రాకపోవడమూ, చావిన అవుటకన్నా అడవుల్లో తిండిలేక మాడుటకు సంసిద్ధులైన కాంటన్ ప్రజల, రాజకీయ చైతన్యము, జాతీయవాంఛ, అంతిమవిజయములో నమ్మకమునే తెలియజేస్తవి. జపాను ప్రవేశించిన 2 గంటలలోనే, పెరకానరి బ్రిడ్జి, ఎలక్ట్రిక్ పవరు స్టేషను, రేడియోస్టేషను (జపాను విమానాలు యిన్నిరోజులుగా నాశనం చేయలేనివి) నాశనం చేయబడ్డవి. రాత్రిళ్లు పట్టణమంతా, మందుగుండు సామాన్లపేలి, భగ్గుమనిమండేవి. చైనీయులు ఖాళీచేశారు. కాని జపాను సైన్యాలు భయపడి గ్రామాల్లో తలదాచుకున్నారు.

కాంటన్ పట్టుకోగానే, ప్రభుత్వం హాంకౌ వదలి, కొండలలోని చుంకింగుకే వెళ్ళినది. యుద్ధమింకా నరింత తీవ్రమయింది. కాని యీసారి చైనాసైన్యాలు జపాను ఘాతుకాల దెబ్బకు ప్రతిదెబ్బయిస్తూ పోరాడుతున్నారు. ఒక్క వారి దేశమునకేగాక, మనకుకూడా విమోచనము సంపాదిస్తున్నారు. జపాను ఘాతుకులు నాశనం పొందాలంటే, భారతదేశం, చైనా ఒకటిగా కలిసిపోవాలి. ఈ రెండుదేశాల విమోచనమే, జపాను దురాక్రమణ నరికట్టుతుంది. జపాను ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం యిస్తుంది.

———




డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్‌మీద ఉంచుకునే యున్నగ అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు ఫ్రేములు అన్ని మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

నమ్మకమైన

నగల దుకాణం

నమ్మకము, త్వరగా యివ్వుట, కొత్తరకాలు.

పేటికి ప్రసిద్ధికెక్కిన

★ అంగడి ఏది?

గుండాల వెంకట

సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.

(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం. బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటర్. జి. వి. రెడ్డి, గోపాలపురం కూ॥ గో॥ జిల్లా

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చప్పి, తిమ్మిర్లకు త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల డబ్బాను మాత్రమే వాడుము. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 6-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

కొనేటప్పుడు

ట్రేడు మార్కు

ZAMA OIL

గమనింపుడు

జామాఆయిల్

వివిధరకముల

నొప్పులకును, బాధలకును.

అన్నిచోట్ల అమ్మబడును.

అమర్‌చెంద్, శోభాచెంద్ P.T. మదరాసు.

మునిపుంగవుని మహామహిమ.



రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డన్ పిల్సు" ఆశ్చర్యకరమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవించ మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారిగ మరు ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుత ప్రభావమును స్విట్జర్లండులో ముసలి ఎలుకలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు కూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నాటికి నాడు కల్లధికమగును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవించ మొదలిడుడు మందు సేవించుటకు ముందు మీ తూనికచూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు రెండవతక్షణను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల క్షేమ విజృంభించుటకు యింతకంటె వేరొద్వారేదు.

30 దినాలు సీసా 5-0-0

15 దినాలు ,, 3-0-0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.

# నెల్లూరు గలాటాలు

—మా ప్రత్యేక విలేఖరి

### 17 తేది.

రాజీవాటవీధిలో పగలు హిందువుల యిండ్లు రెండు తగలబెట్టగా ఆర్పిరి.

శ్రీరంగరాజపురంలో ఆస్థలాల భూకామందు పెద్దసాహెబ్ యిల్లు ఈరాత్రి 7 గం॥కు వరకు రామ్మతీది చేసిరి.

### 18 తేది.

సంతపేటవీధిలో అల్లాడి అనంతనారాయణ అనే మాలీ పోలీసుతయ్యేగిని మహమ్మదీయులు పొడిచారు. ఈ సందర్భంలో టీపాపువాలా కరీమును అరెస్టుచేశారు.

జిల్లాకోర్టునుండి, సబ్‌కోర్టుకు స్వంతకార్లతో నడిచి వస్తుండగా జిల్లాబోర్డుఆఫీసుకు ఉత్తర ప్రాంతాన వకీలు ముత్తిరాజు శ్రీనివాసరావు గారిని కత్తితో పొడిచారు. ఈ సందర్భంలో షేకు ఖాజాను అరెస్టుచేశారు.

మండ్ల అమ్మకొనే ఒక కోమటి స్త్రీని జండావీధిప్రాంతంలో కొట్టారట.

కూరగాయల మార్కెట్టువద్ద ఒక మహమ్మదీయుని పొడిచారట.

మూలపేటలో ఒక మహమ్మదీయుని పొడిచిన సందర్భంలో వేలూరు సుబ్రహ్మణ్యమును అరెస్టుచేశారు.

స్టోన్‌హౌసు పేటలో తిరునేకంఠం అన్నపు మెట్లలు పెట్టించుకున్నట్లు, ఆయుర్వేద ఆసుపత్రిం తెరచిన ఏర్పరచిన కాస్మోపాలిటన్ క్లబ్బులో ఈదినం ఉ॥ 10 గం॥కు పెనుబోలు సుబ్బయ్యను వేలాడుటను కాబోలు బీరువాలో కాచుకొనియుండిన షేకు అబ్దుల్ రజాక్‌ను అరెస్టుచేసిరి. ఈ పులి 14 తేది వుడయువద్ద పుత్సవంపేటలో గాయపడ్డట్టు కుడి భుజంమీద కత్తిపోటునుబట్టి పోలీసు గుర్తించింది.

### 19 తేది

ఉదయం ఒకముస్లింపై రాయిపడ్డదని విప్రమండపంమీదవున్న తహశీల్‌దార్ గువ్వల వెంకటరెడ్డిగారి తమ్ముడు వెంకట సుబ్బారెడ్డిని స్టేషన్‌కు పట్టుకపోయి వదిలారు.

సంతపేటవీధి జమ్మామసీదువద్ద హిందూపత్రికారులో చెన్నలకంటి రాఘవయ్యగారు వెళ్లుచుండగా రాళ్ళతోకొట్టిరి.

### 20 తేది.

ఈరాత్రి బజారులో మేకల వెంకటస్వామి గారి బండ్లకొట్టుకు నిప్పు అంటించబడినది. కాని వెంటనే ఆర్పివేసిరి.

స్టోన్‌హౌసు పేట వడ్డెలవీధిలో ఒకరెడ్డి యిల్లు కాల్చబడెను.

కుమ్మరవీధిలో మొక్కలుండి కాలిచేసిన పూరిళ్ళు రెండింటికి నిప్పంటించిరి.

కామాటివీధిలో ముస్లింగోరీలు త్రొవ్వుటకు పోతేటందుకు హిందువులు గడ్డపారలు పట్టుకొని వచ్చారని పాకీం బాషా మొహిద్దీన్ అరచి పోలీసుల పిలిచారు. వారొచ్చేటప్పటికి అక్కడెవ్వరూలేరు. గడ్డపారమాత్రం తీసుకవెళ్లారు.

### కొత్తహాలు కేసు

కొత్తహాలులో పరుగులు తగులబెట్టబడిన సందర్భంలో విడవలూరు మున్సబ్ కంటిరెడ్డి వీరారెడ్డిగారి పరిచర్యకు విడవలూరునుండి వచ్చియుండిన ఆరంభరావు రమణారెడ్డి, బెల్లంకొండ లక్ష్మింగారు అను వారలను 17 తేది అరెస్టు చేసిరి. ఈ రెడ్డికిమాత్రం జామీనుకోరగబడెను. పోలీసు కేసు ఏమంటే:—తగులబెట్టి వెళ్తుంటే పట్టుకున్నామని. ముద్దాయి డిఫెన్సువాదం:—తాను వీరారెడ్డి పరిచర్యకువచ్చి కొత్తహాలు ప్రక్క చెరుకుల్యదుల వీధిలో తమబస వాకిట్లోవుండగా పట్టుకపోయినారని.

ఈసందర్భంలో కంటిరెడ్డి వీరారెడ్డికి మందిచ్చే యునానీ డాక్టరు సయ్యద్ సాహెబ్ (తాన్యకాలేజీ) గారిని మేజస్ట్రేటు 18 తేది విచారించి రమణారెడ్డికి మాత్రం జామీను యిచ్చారు.

పాకీం సయ్యద్ సాహెబ్ చెప్పిన స్టేటుమెంటులోని అభిప్రాయం:—

"ఈ రమణారెడ్డి తనవద్దనుండి వీరారెడ్డికి మందు తెస్తుంటాడనీ, ఈ గలాటాతో యితనికి సంబంధం వుండదనీ, మహమ్మదీయులు ఇతన్ని సంకలించరనీ" చెప్పారు. ఈరెడ్డికి మాత్రం యం. విశ్వనాథరావుగారు వకీలు.

రెండో ముద్దాయి జామీన్ విషయం రెవరూ ఎత్తుకోలేదు.

### శవ అంతర్ధాన కేసు

కలువాయిలో తే 10–10–41 తేదిన ఖూనిచేయబడి, హెడ్ కానిస్టేబిల్ స్వాధీనంలో నున్న జాఫర్ అనే ముస్లింశవం అంతర్ధానమైంది. ఈ సందర్భంలో కొందరు హిందువులను అరెస్టుచేసి, 14 దినాలు రిమాండులో పెట్టి చార్జిషీటు పెట్టకనే విడుదలచేశారు. తిరుగా యిదే ముద్దాయిల మీద సెప్టెంబరులో కేసు పెట్టారు. ఖూనీచేయబడిన జాఫర్, బ్రతికివుండగా యీముద్దాయిలు బలమైన ఘాతికలిగించారనీ, రైటింగ్ చేశారనీ, 4 నెలలతర్వాత కేసుపెట్టారు. నెల్లూరు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు విచారించి ముద్దాయిలు నిర్దోషులని 18 తేది తీర్పుచెప్పిరి. విశ్వనాథరావుగారు ముద్దాయిల పక్షంలో వాదించిరి.

—

### మార్లగుంట కేసు.

మార్లగుంట రైటింగుకేసులో అరెస్టు చేయబడిన 13 గురు ముద్దాయిలపక్షాన సెషన్సు కోర్టులో జామీను పెట్టగా 20 తేది నిరాకరించబడెను. హైకోర్టుకు పోయెదరేమో?

—

# శ్రీరామ విద్యాపీఠము

(బుచ్చిరెడ్డిపాళెం)

—

1942 మార్చి 4,5,6,7,8 తేదులలో జరిగిన (ఆయుర్వేద) పరీక్షలో ఉత్తీర్ణులైనవారు.

1–వ తరగతి:— నంబర్ 152 రు ఆర్.యం. నాగప్పగారు, బెంగుళూరుసిటీ.

2–వ తరగతి:— నం 140 రు యం. వి. నరసింహయ్యగారు, మైసూరు; నం 148 రు ఓ. కె. జాండ శెట్టిగారు.

3–వ తరగతి:— నం 136 రు టి. యం. సోమనాథశాస్త్రిగారు, బాదామి; నం 140 రు జి. రుద్రప్పగారు, బెంగుళూరుసిటీ.

ఇట్లు,

శ్రీమాన్ వైద్యవిద్వాన్. ఆయుర్వేదరత్న

డి. యల్. నారాయణపండిత్

ప్రిన్సిపాల్.

# పల్లెటూళ్లు

— —

### కావలి కారు.

సినిమాహాల్లోని అంగళ్లలో చీకటి చేసుకొని చరాయించిన కారుమాత్రం తానుపోనాటట్ చేసుకోకుండా పోయింది. దీన్నే యింగ్లీషులో ప్వరోపకేళ పాండిత్యమంటారు.

—పరిశీలకుడు.

.........

### వైశ్యస్త్రీ పునర్వివాహం.

కనిగిరి తా॥ పొంగళ్లూరు మునగమూరు చినవెంకయ్యశెట్టిగారు శ్రీ సుబ్బమ్మగారికిని, కలువాయి మునగా సుబ్బారాయుడుశెట్టిగారికిని, కావలిలో నాగమూని వీరరాఘవయ్యగారింట 10.4.42 తేదిన సంస్కరణవివాహం వైభవంగా జరిగింది. పలువురు పురప్రముఖులు విచ్చేసి ఆశీర్వదించిరి.

—పాయుడు.

●

### బిట్రగుంట రైల్వేపనివారల సంఘం.

పైసంఘ జనరల్ బాడీ 17 తేది సమావేశమై యీక్రిందితీర్మానముల చేసెను.

(1) నేటి పరిస్థితులలో యిచ్చుట వుండుటకు వీలులేదు గాన కార్మికసంఘాములను దూరప్రదేశములకు పంపుటకు ఉచితప్యాసులను, రెండు నెలల జీతాలను, సెలవులను యివ్వవలెను.

(2) కార్మికుల అప్లికేషనులు, అపీళ్లు, పంపుకొనుటకు నిరుత్సాహపరచవలసినది అనే కంపెనీ ప్రకటనకు చింతిల్లుచున్నాము..........

(3) "కే అర్ధ సెలవుస్కీముగను వెంటనే అములుపరచవలెను.

(4) ప్రస్తుతము గ్రెయిన్‌షాపులందు కందికాలు తగినంతగనియుంచుపుగాన పెట్టినను నిర్మించవలెను.

(5) యుద్ధప్రయత్నాల్లో పికిభవిష్యాములు పడేపడే చెప్పుచున్నను జపాన్ సైన్యాల వదలకుండుటను నిరశించి వెంటనే ఏ పరిస్థితులు వేచియుండక వదలవలెనని కోరడమైనది.

(6) దురాక్రమణను ఎదుర్కొనుటకు కార్మికులకు మిలిటరీశిక్షణలను యివ్వవలెను.

—ఆర్. వి. సుబ్రహ్మణ్యం.

బ్రాంచి సెక్రటరి.

●

### కందుకూరు ప్రా. వి. సభ

తాలూకా ప్రాథమిక విద్యామహాసభ 4.4.42 తేది శ్రీ గుబ్బ వెంకటసుబ్బరామయ్యగారి అధ్యక్షతక్రిందజరిగింది. 250 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, కేంద్రనులు వచ్చిరి. విద్యాశాఖాధికారులు, పెద్దలు పలువురు విచ్చేసిరి. సబ్‌మేజిస్ట్రేటు వెంకటరత్నం నాయుడుగారు సభ ప్రవర్తనమును తెరచిరి. పలువురు ఉపన్యసించిరి. ఎన్నికగలగారి పాలకిర, లోపించిన అన్నిరంపులు లను పూర్తిచేసినది. యూనియన్ ఎన్నికలు జరిగెను.

—కోటయ్య.

●

### నంద్యాలప్రాంతీ సభలు

ఓబులురెడ్డిని వదలాలి.

నరసింహా, కె. వెంకటసుబ్బారెడ్డి, పుల్లారెడ్డి గారలు నంద్యాలతాలూకా జూపెల్లి, శ్రీశైలపురి, రామపాడు, గగ్గుటూరు; కొత్తూరు, అనుభాయి, పునులూరు గ్రామాలలో 4 తేది నుండి మూడురోజులు ప్రచారము చేసిరి.

సభలలో ప్రజారక్షణ సంఘాలవశ్యకతను బోధించిరి. కొన్నితీర్మానములు గావించబడెను. అందులో ఓబులురెడ్డిగారిని వదులవలెననికూడా తీర్మానించిరి.

—ఓ. వి.

●

### గూడూరు వార్షికోత్సవం

13 తేది సాయంత్రం బోర్డుహైస్కూలు కిటుకరి అసోసియేషన్ వార్షికోత్సవము ప్రెసిడెంటు కోదండరామిరెడ్డిగారి ఆధ్యక్షతక్రింద జరిగింది. దీక్షితులు చింతా గారికబనులు కాండూరు కృష్ణమాచార్యులవారు. "మన విజ్ఞానము" ను గూర్చి ఉపన్యసించిరి.

గ్రిద్దలూరు వెంకటపలపతి నాయుడుగారు, దివంగత రంగయ్యనాయుడుగారి జ్ఞాపకార్థము రు 250 ల పుస్తకాలను గ్రంథాలయమునకు కొనసంగిచరితార్థులైరి. ఆనంతాచార్య విరచిత 'సత్యాత్మ' నాటకము ఆరాత్రి ప్రదర్శింపబడెను.

— — —ఓ. వి.

### నెల్లూరుతాలూకాలో గ్రామరక్షణ సంఘాల ప్రచారం.

శ్రీ గోపాలరెడ్డి, ప్రెసిడెంటు వంగల్లు కోదండరామిరెడ్డి, బొమ్మా కేసురెడ్డిగారలు 21 తేది సాయంత్రం చినచెరుకూరులోను, రాత్రి తోటపల్లి గూడూరులోను, 22 తేది ఉదయం పాపిరెడ్డిపాళెంలోను, సభలుజరిపి యుద్ధసందర్భాల్లో గ్రామరక్షణ సంఘాల స్థాపించి, గ్రామాల్లో ఐకమత్యంతో మెలగవలసినవిషయాలగూర్చితియ్యగా ఉపన్యసించిరి.

—ఓ. వి.

# —నోటీసు—

ఇందువలన యావన్మందికి తెలియజేయడ మేమనగా:— నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకాలోని నెల్లూరు జిల్లాబోర్డువారి హక్కు అనుభవములో నుండు నెల్లూరుపాళెం రహదారిబంగళాను స్థలములోసహా, సదరు బంగళా తివరణములో నెల్లూరు లోకల్‌ఫండు అసిస్టెంటు యింజనీరువారిచే తే 15—5—42 ది శుక్రవారము సాయంకాలము 3 గంటలకు బహిరంగముగా యేలమువేయబడును. బంగళాయొక్క సరిహద్దులు ఇతర వివరములను ఆత్మకూరు లోకల్‌ఫండు ఓవర్సీయరువారి ఆఫీసులోగాని, నెల్లూరు లోకల్‌ఫండు అసిస్టెంటు ఇంజనీరువారి ఆఫీసులోగాని, జిల్లాబోర్డు ఇంజనీరువారి ఆఫీసులోగాని ఆఫీసులు పనిచేయు దినములలో 11 గంటల నుండి 5 గంటల వరకు కనుగొనవచ్చును.

జిల్లాబోర్డు ఇంజనీరువారిఆఫీసు – నెల్లూరు 11—4—42 | యమ్. దురాసి. జిల్లాబోర్డు ఇం. నీరు.

Printer, Publisher, and Editor: N. V. Ramu Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore